కర్నూలు | నంద్యాల
వార్త
20 ఏప్రిల్ , 2023 గురువారం పేజీలు 4

# పారిశుద్ధ్యంపై ప్రతిరోజు పత్రికల్లో వార్తలు వస్తున్నప్పటికి.. అధికారులు పట్టించుకోవడం లేదు

**: జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్**




**నంద్యాల, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** జిల్లాలో అన్ని గ్రామ పంచాయితీల్లో పారిశుద్ధ్యం అధా ్వన పరిస్థితుల్లో ఉందని ప్రతిరోజు అన్ని గ్రామాల్లో మురుగు చెత్త చేదారం అధ్వాన రీతిలో ఉన్నట్లు ప్రతిరోజు పత్రికల్లో వస్తున్నప్పటికి సంబంధిత ఇఓఆర్డీలు, పంచాయితీ సెక్రెటరీలు ఏమాత్రం శ్రద్ద చూపక నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం కలెక్టరేట్‌లోని విసి కాన్ఫరెన్స్ హాల్‌లో డిపిఓ శ్రీనివాసులు, డ్వామా ఏపిడి, డిఎల్‌పిఓల సమక్షంలో విసి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర ్భంగా కలెక్టరు మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటికి ఇబ్బంది లేకుండా పైపులైన్ మోటార్ మరమ్మత్తులు చేపట్టాలన్నారు. చేతిపంపుల రీపేరు ఎప్పటి కప్పుడు చేయించాలన్నారు. ఇఓఆర్డీలు పంచాయితీ సెక్రెటరీలతో సమావేశం నిర్వహించి పారిశుద్ధ్యం మెరుగుదలపై పటిష్ట ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. స్పందన సమస్యల అసంతృప్తిపై కారణాలను అన్వేషించాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో చెత్త నుంచి సంపదను తయారుచేసే కేంద్రాలపై ప్రత్యేక దృష్టిసారించి పెండింగ్‌లో ఉన్న షెడ్ నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. గ్రామాల్లో చెత్తచేదారం తొలగించి వాటిని సందప కేంద్రాల తయారీలో ఎరువులుగా మార్చుడం వల్ల గ్రామ పంచాయితీలకు అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం కూడ మెరుగుపడుతుందన్నారు. నిధులు లేవని స్థల సమస్య ఉందని కారణాలు చెప్పి తప్పించుకోవడం సరికాదని అధికారులకు హితువు పలికారు. సమావేశంలో వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో.. క్రీడల్లో రాణించాలి

**- టీజి భరత్**

**కరూ ్నలు న్యూసిటి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** క్రీడాకారులు తాము ఎంచుకున్న క్రీడల్లో క్రమశిక్షణ, అంకితభావంతో సాధన చేసి ఉన్నత స్థాయికిచేరుకోవాలని కర్నూలు అసెంబ్లీ టిడిపి ఇంచార్జ్ టిజి భరత్ పేర్కొన్నారు. నగరంలోని ఎస్టీబిసి కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన స్మారక హాకీ పోటీల సందర్భంగా క్రీడాకారులకు హాకీ బ్యాట్లతో పాటు క్రీడా దుస్తులను ఆయన ముఖ్య అతిథిగా హాజరై పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తండ్రి ప్రతాపరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు విదేశాల్లో ఉంటూ నగరంలోని హాకీ టోర్నమెంటు నిర్వహించడం అభినందనీయం అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడిగా ప్రతాపరెడ్డి అందరికి అదర్శప్రాయం అని చిన్నతనం నుంచి తనకు ఆయనతో అనుబంధం ఉందనా ్నరు. ఈసందర ్భంగా గురువు ప్రతాపరెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. నగరంలో క్రీడల అభివృద్ధికి అవసరమైన సహకారం తమ నుంచి ఎప్పుడు ఉంటుందని యువనేత టీజి భరత్ వెల్లడించారు. కార్యక్రమంలో టోర్నమెంటు నిర్వాహకులు కిరణ్, ప్రదీప్ సామ్, మల్లిఖార్జున శివశంకర్, భాస్కర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# టిడిపితోనే.. బిసిలకు సామాజిక న్యాయం

- వైసిపిలో కబ్జా తప్ప అభివృద్ధి శూన్యం
- రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం
- బిసిలతో ముఖాముఖీలో నారా లోకేష్

**నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీతోనే బిసిలకు సామాజిక న్యాయం జరిగిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. బుధవారం యువగళం పాదయాత్రలో భాగంగా 75వ రోజు ఆస్పరి మండలం వలగొండ క్రాస్ నుంచి పుప్పాలదొడ్డి, కైరిప్పుల, కారుమంచి మీదుగా ములుగుందం వరకు 14కి.మీలు నడిచారు. ఇప్పటివరకు 974కి.మీలు పూర్తి చేసుకున్నారు**

*ఆస్పరి, ప్రభాతవార్త :*









ఆలూరు టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, మాజీ మంత్రి అఖీలప్రియ, రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం మల్లికార్జున, టిడిపి మాజీ భాద్యులు వీరభద్రగౌడ్, వైకుంఠం శివప్రసాద్, వ్యాపారవేత్త వైకుంఠం జ్యోతి, మాజీ జడ్‌పిటిసి బుజ్జమ్మ, మాజీ ఎంపిపి రామచంద్రనాయుడు, లోకేష్‌తో కలిసి నడిచారు. ప్రజలను ఆప్యాయతతో పలకరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ యాత్ర ముందుకు సాగింది. కారుమంచి గ్రామ సమీపంలో జరిగిన బిసి సామాజిక వర్గం ప్రతినిధులతో ఏర్పాటు చేసిన బిసిల ముఖాముఖీలో నారా లోకేష్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం బిసిలకు తీవ్ర అన్యాయం చేసిందని, బిసిల శ్రేయస్సు టిడిపితోనే సాధ్యమన్నారు. వైసిపి ప్రభుత్వంలో బిసిలపై దాడులు, అక్రమ కేసులు పెరిగాయ న్నారు. స్థానిక సంస్థల్లో బిసిలకు 34శాతం రిజర్వేషన్లను తెలుగుదేశం ప్రభుత్వం కల్పిస్తే వైకాపా ప్రభుత్వం 10శాతానికి కోత పెట్టి 16,500 మంది బిసిలకు పదవులు దక్కకుండ చేశారని ఆరోపించారు. బిసి కార్పొరేషన్ ఏర్పాటు చేసి చిల్లిగవ్వ డబ్బులు కూడా ఇవ్వలేదన్నారు. బిసిలకు ఎవరి పాలనలో న్యాయం జరిగిందో వైకాపా నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమేనా అని సవాల్ విసిరారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, సంక్షేమం, రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యం టిడిపికే సాధ్యమైందన్నారు. బెంచి మంత్రి గుమ్మనూరు జయరాం నియోజక వర్గానికి చేసిందేమీ లేదన్నారు. నియోజకవర్గంలో రోడ్లు అద్వాన్నంగా ఉన్నాయని, అనేక గ్రామాల్లో తాగునీటి సమస్య వేధిస్తుందని ఇలా ఎన్నో సమస్యలతో ప్రజలు ఇబ్బందు లు పడుతుంటే పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన మంత్రి గుమ్మనూరు జయరాం వాల్మీకి సోదరులకు చేసిందేమీ లేదన్నారు.

• వివరాలు 2లో

## జిల్లాలో 25 మంది పోలీసులకు స్థానచలనం

**నంద్యాల క్రైం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలోని విఆర్‌లో వున్న ఎఎస్‌ఐలు, హెడ్‌కానిస్టేబుల్, ఉమెన్ పిసిలను బుధవారం జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఎట్టకేలకు 25 మంది పోలీసులకు స్థానచలనం కలి ్పస్తు ఉత్తర్వులు జారీచేశారు. ఎఎస్ఐ మాధవస్వామి విఆర్ నుండి కొత్తపల్లె పిఎస్, బి ప్రసాద్ ఆత్మకూరు పిఎస్, ఎస్ శ్రీదర్ డిఎస్బీ నంద్యాల, ఎస్ చంద్రశేఖర్ నంద్యాల తాలూక పిఎస్, పి వి రమణ నంద్యాల వన్‌టౌన్ పిఎస్, డి గంగన్న కొలిమిగుండ్ల పిఎస్, బి తిరుపాల్‌నాయక్ బేతంచెర్ల పిఎస్, రంగస్వామి ఆళ్లగడ్డ అర్బన్ పిఎస్, కె సంజీవయ్య జలదుర్గం పిఎస్, కె నాగమద్దయ్య నంద్యాల పిఎస్ అటాచ్‌డ్ బిసిఆర్‌బి, ఎంవి భానుప్రకాష్ బేతంచెర్ల, డి బాలవుశేన్ బేతంచెర్ల, పివి కృష్ణం నాయుడు నంద్యాల తాలూక అర్బన్ పిఎస్, ఎన్ చెన్నయ్య బేతంచెర్ల, బి మౌనిక బనగానపల్లె పిఎస్, బి శివ మహేందర్‌రెడ్డి శ్రీశైలం వన్‌టౌన్ పిఎస్, జి షెక్ హిదాయతుల్లా శ్రీశైం అటాచ్‌డ్ స్పెషల్‌పార్టీ డి మౌలాలి శ్రీశైలం పిఎస్ అటాచ్‌డ్-2 స్పెషల్ పార్టీ, బి రాఘవేంద్ర శ్రీశైలం వన్‌టౌన్ పిఎస్, బి రాంబాబు నాయక్, శ్రీశైలం వన్‌టౌన్ పిఎస్ అటాచ్‌డ్ స్పెషల్ పార్టీ బదిలీలు జరిగాయి. తక్షణమే అయా పోలీస్‌స్టేషన్లలో రిపోర్టు చేసుకోవాలని ఎస్పీ ఉత్తర్వులు జారీచేశారు.

## గని రైతు పొలం బావిలో మొసలి ప్రత్యక్షం

**- ఆరు గంటలపాటు రెస్క్యూ ఆపరేషన్**







**గడివేముల, ఏప్రిల్19, ప్రభాతవార్త ;** మండలంలోని గని గ్రామ సమీపంలో ఎల్.కె.తండా గ్రామానికి వెళ్లే రహదారి సమీపంలోని గని గ్రామానికి చెందిన శ్రీధర్ పొలంలోని బావిలో మొసలి ఉండడం గమనించారు. గమనించిన రైతు శ్రీధర్ గని బీట్ ఆఫీసర్ విమల్‌కుమార్‌కు సమాచారం అందించారు. పై అధికారులకు సమాచారం తెలపగా పాణ్యం రేంజ్ ఆఫీసర్ మాధవి, నాగార్జున సాగర్ శ్రీశైలం టైగర్ రిజర్ ్వ వన్యప్రాణుల రక్షణ డాక్టర్‌జుబేర్, నంద్యాల డిస్ట్రిక్ ఫారెస్ట్ ఆఫీసర్ వినీత్‌కుమార్, బేతంచెర్ల సెక్షన్ ఆఫీసర్ అనిల్‌కుమార్, గని బీట్ ఫారెస్ట్ గార్డు ఆఫీసర్ విమల్, ఆత్మకూరు రెస్క్యూటీం జేసీబీ సాయంతో దాదాపు 6 గంటల సమయం రెసూ ్క్య చేసి మొసలిని బంధించారు. పాణ్యం రేంజర్ ఆఫీసంర మాధవి మాట్లాడుతూ శ్రీధర్ పొలంలోని బావిలో మొసలిని గుర్తించి సమాచారం అందించారని, ఆ మొసలి పక్కనే ఉన్న వాగు నుంచి బావిలోకి వచ్చి ఉండొచ్చన్నారు. బంధించిన మొసలిని నాగార్జునసాగర్ శ్రీశైలంటైగర్ రిజర్ ్వ వన్యప్రాణులరక్షణ వాహనంలో సంగమేశ్వరం దగ్గరలోని కొట్టాల చెరువు (వరద రాజస్వామి ప్రాజెక్ట్)కు తరలిస్తామని చెప్పారు.

# రావణకాష్టం రగిలినట్లేనా...!

- భగ్గుమన్న వైకాపా.. రాజకీయ కక్ష్యలు
- కట్ట తెచ్చిన తంటా...!
- ఇక్కడి నుంచి వెళ్లిపో... !
- టార్గెట్ ఎస్ఐ
- రంగంలోకి జిల్లా ఎస్పీ






**వైకాపాకు చెందిన ఒక రాజకీయ నాయకుడు కట్టపై కూర్చోగా, నీవు ఇక్కడ నుంచి వెళ్లిపో అని వైకాపాలోని మరోవర్గం అనడంతో తారా స్థాయికి చేరుకున్న వైకాపా రాజకీయ కక్ష్యలు భగ్గుమన్నాయి. ఇక వైకాపాలో నెలకొన్న వర్గ విబేధాలు చిచ్చు రావణకాష్టంలా రగులుకున్నట్లేనా? ఈ పరిస్థితులకు ఎస్ఐ టార్గెట్ కాగా, జిల్లా ఎస్పీ రంగంలోకి దిగేదాకా పరిస్థితి నెలకొంది అంటే నియోజకవర్గంలో పరిస్థితి ఎంత దిగజారిపోయాయో గమనించవచ్చు.**

**మిడుతూరు, ఏప్రిల్19, ప్రభాతవార్త ;** మండలంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పీరుసాహెబ్‌పేట గ్రామంతో పాటు మండలకేంద్రమైన మిడుతూరులోని కొంతభాగం మిడుతూరు సచివాలయం-2 పరిధిలోకి వస్తుంది. ఇందులో భాగంగా మంగళవారం రాత్రి మిడుతూరులోని ఎస్సీ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే తోగరు ఆర్థర్ ఆధ్వర్యంలో జరుగుతుంది. కాగా ఆ సమయంలో వైకాపా నాయకుడు చెరుకుచర్ల రఘురామయ్య ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ భవనం కట్టపై కూర్చోగా, నీవు ఇక్కడి నుంచి వెళ్లిపో, మా ఊరిలో నాయకులు లేరా అంటూ ఎస్సీ కాలనీకి చెందినవారు అనడంతో అక్కడ జనాలు గుమికూడడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే వెంటనే ఎస్ఐ మారుతిశంకర్ జోక్యం చేసుకొని చెరుకుచర్ల రఘురామయ్యను అక్కడి నుంచి వాహనంలో పంపించి వేశారు. కొద్దిసేపటికి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాట్లాడుతూ దురుసుగా ప్రవర్తించిన వారిని అదుపులోకి తీసుకోకుండా నీవు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నుంచి రఘురామయ్యను ఎలా పంపించి వేస్తావ్ అంటూ.. ఇదే పరిస్థితి కొనసాగితే నాయకులు గడపగడపకు కార్యక్రమంలో ఎలా పాల్గొంటారు అంటూ ఎస్ఐని మందలించినట్లు తెలిసింది. అనంతరం ఈ సంఘటన జరిగిన కొద్దిసేపటికే స్థానిక ఎస్ఐని రఘురామయ్యలు ఫోన్‌లో ఒకరిపైఒకరు మాటల తూటాలు పేల్చుకున్నట్లు తెలిసింది. తర్వాత సీన్ అంతా ఎస్ఐ పనితీరుపై ఎమ్మెల్యే జిల్లా ఎస్పీ రఘురవీరారెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. ఈంతో జిల్లా ఎస్పీ రంగంలోకి దిగి కిందిస్థాయి పోలీసు ఉన్నతాధికారులతో చర్చించినట్లు తెలిసింద. అయితే బుధవారం ఎమ్మెల్యే మిడుతూరులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గంభీరంగా కొనసాగింది. అనంతరం రఘురామయ్య స్థానిక పోలీస్‌స్టేషన్ వరకు తన అనుచరులతో ఊరేగింపుగా వచ్చారు. ఎసై మారుతిశంకర్‌పై బదిలీ వేటు కోసం ఎమ్మెల్యే, రఘురామయ్యలు విశ్వప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. అయితే ఏపీ క్రీడాప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, ఆయన వర్గం రెండు రోజులుగా జరిగిన పరిణామాలపై ఎస ఐ బదిలీ ప్రయత్నంపై ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే. ఏది ఏమైనా రాజకీయ నాయకులకు వెన్నుపోటు, అధికారులకు బదిలీ వేటు ఎప్పు పడుతుందో ఊహించడం కష్టం.



# మండుతున్న సూర్యుడు..!

- పొంచిఉన్న వడదెబ్బ ప్రమాదం..
- ఉక్కపోతతో వృద్ధులు తీవ్ర ఇబ్బందులు..
- నిర్మానుష్యంగా మారుతున్న రోడ్లు..
- 42 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రత..
- భరించలేక పోతున్న ప్రజలు..
- జాగ్రత్తలు తప్పనిసరి అంటున్న వైద్యులు..



**" రోహిణీ కార్తెలో రోళ్లు పగులుతాయని నానుడి.. అయితే రోహిణి కార్తె మే నెల 25వ తేది తరువాత ప్రారంభమవుతోంది.. కానీ కొన్ని రోజుల ముందు నుండే భానుడు దారెత్తిస్తున్నాడు.. రోజు రోజుకు తన ప్రతాపాన్ని పెంచుతున్నాడు.. దీంతో మనుషులతో పాటు పశుపక్ష్యాదులు విలవిలలాడుతున్నాయి... ఎండ వేడిమికి తట్టుకోలేక వడదెబ్బతో పిట్టల్లా రాలుతున్నారు.. వందల మంది ఆసుపత్రిల్లో చేరుతున్నారు.. ఉష్ణోగ్రత 42 డిగ్రీలు చేరుకుంటోంది.. ఉదయం 9 గంటల కల్లా రవికిరణాల తాకిడి తట్టుకోలేని పరిస్థితి.. మధ్యాహ్నం వేళ బయటికి రావాలంటేనే జంకుతున్నారు.. నిత్యం కిక్కిరిసి ఉండే రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి."**

**కోసిగి, ప్రభాతవార్త :**

ఎండ వేడిమితో జిల్లాలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. వేడి ప్రభావంతో జిల్లాలో సుమారు రెండు వేల మంది వరకు అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలైనట్లు వైద్యులు తెలుపుతున్నారు..జిల్లాలో గత రెండు రోజుల నుండి 42 డిగ్రీల సెల్సియస్ మేర ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు తెలుపుతున్నారు.. ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు వేడి గాలులు వీస్తుండడంతో జిల్లా వాసులు ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.. ఎండల తీవ్రత రోజు రోజుకు ఎక్కువవుతోందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు..

**రోడ్లు నిర్మానుష్యం:** ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో ప్రజలు ఇళ్ల నుండి బయటికి వెళ్లేందుకు ఇష్టపడడం లేదు.. అప్పుడప్పుడు వేధించే విద్యుత్ కోతలతో కొంత ఇబ్బందిగా మారింది..ఎండ తీవ్రత పెరగడంతో ప్రజలు రోడ్లపై తిరిగేందుకు భయపడుతున్నారు. ఉదయం 10 గంటలకే రహదారులపై జనసంచారం తగ్గుతోంది.. సాయంత్రం 4 గంటల వరకు రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి.. ఇక ఉదయం లేక సాయంత్రం మాత్రమే తమ పనులు చేసుకునేందుకు ప్రజలు ఇష్టపడుతున్నారు..ఇళ్లలో ఫ్యాన్లు, కూలర్లు లేకపోతే ఉక్కపోత భరించలేని పరిస్థితి..

• వివరాలు 2లో

# మనం ప్రజా సేవకులం



**: స్పందన సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ఉండకూడదు**
**: భూ హక్కు పత్రాల పంపిణీ 48 గంటల్లో పూర్తి చేయాలి**
**- జిల్లా కలెక్టర్ డా.సృజన**

**కర్నూలు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** మనమంతా ప్రజా సేవకులం, ప్రజలను పదే పదే కార్యాలయాల చుట్టూ తిప్పకుండా సమస్యల ను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.గుమ్మళ్ళ సృజన రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో స్పందన, రీ సర్వే, మ్యుటేషన్ కరెక్షన్, ట్రాన్సాక్షన్, స్టోన్ ప్లాంటేషన్, మీ సేవ సర్వీసెస్ తదితర రెవెన్యూ అంశాలపై సబ్ కలెక్టర్, ఆర్డీఓలు, తహశీల్దార్ లు, రీ సర్వే డెప్యూటీ తహశీల్దార్లు, డిఎల్ పిఓ లతో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సబ్ డివిజన్, మ్యుటేషన్ కరెక్షన్ వంటి చిన్న చిన్న సమస్యల కోసం సింపుల్ గా వాళ్ళ ఇంటి దగ్గరే సచివాలయంలో దరఖాస్తు చేసుకోకుండా ప్రజలు ఇంతదూరం వస్తున్నారంటే సచివాలయంలో అందే సేవల గురించి వారికి చేరడం లేదని అనుకోవాలన్నారు..సచివాలయం లో ఇలాంటి సేవలు అందుతున్నాయని సచివాలయం లోని రెవెన్యూ ఉద్యోగులు ప్రజలకు తెలియ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. స్పందన సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. గడువు లోపు సమస్యలను పరిష్కరించాలని, ఒక వేళ సమస్యను ఏ కారణం చేత అయినా పరిష్కరించడానికి వీలు లేకపోతే, ఆ కారణాన్ని అర్జీదారునికి స్పష్టంగా తెలియ చేయాలన్నారు. కారణం చెప్పకపోతే ప్రజలు మళ్లీ మళ్లీ అదే సమస్యతో కార్యాలయాలకు వస్తారన్నారు. స్పందనలో ఎక్కువ శాతం రెవెన్యూ సమస్యలే ఉన్నాయన్నారు.. ఇందులో 60, 70 శాతం రీ ఓపెన్ అవుతున్నాయంటే అధికారుల నిర్లక్ష్యం కూడా ఉందని అనుకోవాల్సి వస్తుందన్నారు..ఈ సంఖ్య పూర్తిగా తగ్గాలని కలెక్టర్ స్పష్టం చేశారు. 48 గంటల్లోపు పెండింగ్ లో ఉన్న భూహక్కు పత్రాలను పంపిణీ పూర్తి చేసి, నివేదికను తనకు సమర్పించాలని కలెక్టర్ సంబంధిత తహశీల్దార్ లను ఆదేశించారు. ప్రజలను పదే పదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని, మనమంతా ప్రజా సేవకులం అని కలెక్టర్ వ్యాఖ్యానించారు. ఇప్పటి నుండి సరైన సమయానికి పరిష్కరించకపోతే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ ఎఫ్ పిఒఎల్ఆర్ కి సంబంధించి ఆన్లైన్ నందు డేటా ఎంట్రీ పెండింగ్ లో ఉన్న 60 గ్రామాల్లో తహశీల్దార్ లు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఓర్వకల్, వెల్దుర్తి లో గ్రౌండ్ ట్రూతింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆదొని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డి ఆర్ఓ నాగేశ్వర రావు, కర్నూలు ఆర్డిఓ హరి ప్రసాద్, పత్తికొండ ఆర్డిఓ మోహన్ దాస్, డి పివో నాగరాజు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా జడ్జి ఎన్.శ్రీనివాస రావును మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



## మాట చెప్పితే చాలు చేస్తాడు.. అంతే..!



**కోవెలకుంట్ల, ఏప్రిల్ 19, ప్రభాతవార్త** సంక్షేమమే కాదు అబివృద్ధి ఎక్కడ అనే ప్రతిపక్షాల మాటలకు యంయల్ఎ కాటసానిరామిరెడ్డి చేసిచూపిస్తు మాట చెప్పితే చాలు చేస్తాడంతే అనే విదముగా మాట చెప్పి కేవలము స్వల్ప కాల వ్యవదిలోనే బస్టాండును నిర్మించారు. వివరాలోకి వెల్లితే కోవెలకుంట్ల బస్టాండు 1984-85 ప్రా ంతములో నిర్మాణము చేపట్టారు అయితే ప్రస్తుతము బస్టాండు శిథిలావస్థము చేరుకుందని ప్రయాణికులు అంటున్న తరుణంలో నూతన బస్టాండు ఏర్పాట్లు చేస్తానని 6 నెలల క్రిందట మాట ఇచ్చారు. మాట ఇవ్వడమే తరువాయి అంతే చెప్పాడంటే దానికి చేసి చూపించే మనసత్వం ఉన్న వ్యక్తి యంయల్ఎ కాటసాని. అందుకే అర్టిసి సంస్థతో మాట్లాడి రూ 48 లక్షల నిదులు మంజూరు చేయించారు. దీనితో శిథితావస్థవల్ల నిత్యము పెచ్చులూడి పడుతున్న బస్టాండునుకూలదోసి నూతనంగా నిర్మాణము చేపట్టారు. దీనిని ఈ నెల 21వ తేది లాంచనంగా ప్రయానికులకు అంకితము చేయనున్నారు. ఈ ప్రారంబోత్సవమునకు అర్టిసి చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికారు ్జనరెడ్డి యండి తిరుమలరావు, చేత బస్టాండును ప్రారంబించనున్నారు. ఈకార్యక్రమమునకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి షేక్ బేపారిఅంజూత్‌బాష. రాష్ట్ర రవానా శాఖా మంత్రి విశ్వరూప్, అర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాదరెడ్డి, కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్, జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి యంపి పోచాబ్రహ్మనందరెడ్డి హాజరు కానున్నారు. మొత్ ్తం మీద ఎంతో కాలం నుండి ప్రయాణికుల ఇబ్బందులను తీర్చి చెప్పి మాటను చేసి చూపించిన ఘనత కాటసానిరామిరెడ్డికి దక్కింది.



# టిడిపితోనే బిసిలకు సామాజిక న్యాయం

(మొదటిపేజీ తరువాయి) : బోయలను ఎస్టీలలో కలపడానికి సత్యపాల్ కమిటీ సిఫారసు మేరకు టిడిపి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడం జరిగిందని నేడు అడిగిన ప్రశ్నలకు జగన్ ప్రభుత్వం సమాధానం చెప్పకుండ ఆ ప్రక్రియను మళ్లీ మొదలు పెట్టిందని ఆరోపించారు. 2019లో బెంజ్ మంత్రి మొహం చూశామని ఇంతవరకు చూడలేదని యాత్రలో తన దృష్టికి వచ్చిందన్నారు. బెంజ్ మంత్రి వందల ఎకరాలను అధికారి అయ్యాడని ఇక్కడ ఉన్న వాల్మీకులు ఒక్క ఎకరం కొనే పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు. ఇటీవల ప్లాంటేషన్ కంపెనీ భూములపై ఛాలెంజ్ చేశా..ప్రభుత్వ ధర చెల్లిస్తే భూములు రైతులకు రాసిస్తా అని బెంజ్ మంత్రి అన్నారు ఆ డబ్బులు మేము చెల్లిస్తాం అని చెప్పా ఆ భూములు రైతుల పేరిట రాయడానికి బెంజ్ మంత్రి సిద్ధమేనా అన్నారు. నియోజకవర్గంలో కర్ణాటక మద్యం లెక్కలు, పేకాట,ఇసుక, మైనింగ్ లెక్కలు తెలియాల్సి ఉందని,టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే లెక్కలు తేలుస్తామన్నారు. దమాషా లెక్కల ప్రకారం బిసి సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పలువురు బిసి సోదరులతో ముఖాముఖీ మాట్లాడారు. పలుసమస్యలపై స్పందించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పరమాన్‌రెడ్డి,మాజీ జడ్పిటిసి మురళీధర్‌రెడ్డి, మాజీ ఎంపిపి రత్నమ్మ భర్త మాజీ డైరెక్టర్ కృష్ణయాదవ్, మాజీ ఎంపిపి వెంకటేష్,మాజీ వైస్ చైర్మన్ సాలీసాహెబ్, ముత్తుకూరు మల్లి,వెంకటేష్ చౌదరి, శేషాద్రినాయుడు,మనోహర్ రెడ్డి,నర్సిరెడ్డి, ఆత్మా నంద, ఎంపిటిసిలు నరసప్ప, రహంతుల్లా, వీణారెడ్డి, సర్పంచ్‌లు అంజినయ్య, శ్యామలమ్మ, టిడిపి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండుతున్న సూర్యుడు..

(మొదటి పేజీ తరువాయి)

జాగ్రత్తలు తప్పనిసరి: రామగిడ్డయ్య, డీఎంఅండ్‌హెచ్‌వో కర్నూలు..

గత ఏడాది కంటే ఈ సారి ఎండలు ఎక్కువగా ఉన్నాయి..కావున ప్రజలు తప్పని సరిగా ఎండ దెబ్బ నుండి జాగ్రత్తలు పాటించాలి. తాగు నీటిని ఎక్కువగా తీసుకోవాలి..ఇంటి నుండి బయటికి వెళ్లేటప్పుడు గొడుగులు కానీ, టోపీలు కానీ, గుడ్డకానీ తలపై ధరించాలి..ఎండ తగల కుండ ముఖానికి కవరింగ్ చేసుకోవాలి..11గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఇంటిలోనే ఉండడం ఉత్తమం. ఎండలో ఎక్కువ సేపు పనిచేయరాదు.. వడదెబ్బకు గురైన వారికి చెమటలు పట్టడం, కళ్లు తిరగడం, శరీరం వేడిగా ఉండడం వంటి లక్షణాలు కనిపిస్తాయి..వడదెబ్బకు గురైన వారిని వెంటనే నీడలోకి తీసుకెళ్లి బట్టలు విప్పి గాలి తగిలేటట్లు చేయాలి..ఓఆర్ఎస్ పొడిని నీటిలో కలిపి తాగించాలి..వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లాలి.. ముఖ్యంగా పిల్లలకు పళ్ల రసాలు తాగించాలి..తాగే నీటిలో ఉప్పు, నిమ్మరసం కలిపి తాగితే శరీరానికి మంచిది..వైద్యులు అందించిన సలహాలు, సూచనలు, జాగ్రత్తలు పాటిస్తే ఎండలలో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు..

## తాగు నీటి ఇబ్బందిని పరిష్కరించండి

కోడుమూరు,ఏప్రిల్ 18, ప్రభాతవార్త : పట్టణంలోని 20 వ వార్డులోని ప్రజలకు తీవ్ర స్థాయిలో తాగు నీటి ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈ ఇబ్బందులపై పంచాయతీ వార్డు సభ్యురాలు రాజేశ్వరి,మండల సిపిఐ కార్యదర్శి బి.రాజులు గ్రామ సర్పంచ్ భాగ్యరత్న దృష్టికి తీసుకుపోయారు. ఈ మేరకు బుధవారం ఉదయం తాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న కాలనీ ప్రజల ముంగిటకు సర్పంచ్ వచ్చారు. దీంతో ప్రజలంతా తమకు గత కొంత కాలం నుండి తాగు నీటి ఇబ్బందులతో పాటు కాలనీలో మురికి కాల్వలు లేక మురికి నీరు అంతా రోడ్లపై పారడంతో కాలనీల్లో ప్రజలు పలు అంటు వ్యాధుల బారిన పడుతున్నారని ప్రజలు సర్పంచ్‌కు విన్నవించారు. ప్రజల ఇబ్బందులపై స్పందించిన సర్పంచ్ భాగ్యరత్న తాగు నీటి సమస్యను వెంటనే పరిష్కరిస్తానని హామీఇచ్చారు. తమ ఇబ్బందులపై స్పందించి నీటి ఇబ్బందులను చర్యలు తీసుకుంటానని చెప్పడంతో కాలనీ వాసులంతా సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలి

ప్యాపిలి, ఏప్రిల్19(ప్రభాతవార్త): ప్రజల కోసం నిరంతరం పని చేస్తున్న వైఎస్.జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని డోన్ నియోజకవర్గ వైకాపా పరిశీలకులు కోట మురళీధర్‌రెడ్డి, జడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డిలు అన్నారు. ప్యాపిలి పట్టణంలోని మెయిన్‌రోడ్డులో బుధవారం ఇంటింటికి వెళ్లి , జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలు, కులమతాలకు అతీతంగా అర్హులైన వారందరికి సచివాలయాల ద్వారా వాలంటర్ల ఇంటివద్దకే వచ్చి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికలలో వైకాపాను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తుచేశారు. ప్యాపిలి పట్టణం, మండలంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేసినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ బోరా మల్లికార్జునరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బోరెడ్డి పుల్లారెడ్డి, జంగం చంద్రశేఖర్‌రెడ్డి, బోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకు ధైర్యంగా వెళ్తున్నాం..

మిడుతూరు, ఏప్రిల్19, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమ పథకాలు అమలుపరిచారని, అందుకే ధైర్యంగా ప్రజల వద్దకు వెళ్లగలుగుతున్నామని సర్పంచ్ ఉషారాణి అన్నారు. మండలంలోని నాగలూటి గ్రామంలో



బుధవారం సర్పంచ్ ఉషారాణి, సింగిల్‌విండో చైర్మన్ నాగభూషిరెడ్డి, వైకాపా నాయకులు సర్వేశ్వర్‌రెడ్డిలు మా నమ్మకం నీవే జగనన్న అంటూ ఇంటింటికి తిరుగుతూ జగనన్న స్టిక్కర్లు గోడలకు అతికించుతూ అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. సీఎం జగన్ పాలనలో నేరుగా ప్రజలకు పథకాలు అందేలా చర్యలు తీసుకోవడం వల్ల అవినీతికి చెక్ పడిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు తుపాకుల నబిరసూల్, ఉప సర్పంచ్ యశోదమ్మ, చిన్నపుల్లారెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, కరం, అజీజ్, ఎల్లారెడ్డి, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు ఇఫ్తార్ విందు, సెహరి ఏర్పాటు

కొత్తకోట, ఏప్రిల్19, ప్రభాతవార్త ; కొత్తకోటలోని జామియా మసీదులో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి సహకారంతో ముస్లిం సోదరులకు బుధవారం ఉదయం 4 గంటలకు సెహరి మరియు రాత్రి ఇఫ్తార్‌విందును సర్పంచ్ గోపాల్‌రెడ్డి, హైస్కూల్ చైర్మన్ వడ్డే రామన్న ఏర్పాటు చేశారు. సర్పంచ్ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఈ రంజాన్‌మాసంలో ముస్లిం సోదరులు ఎంతో నిష్ఠ నిబద్ధత ఎండను సైతం లెక్కచేయకుండా ఉపవాసాలు ఉంటారన్నారు. ఆ అల్లా చల్లని దీవెనలు ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి కుటుంబం మీద, అలాగే మండల స్థానిక ప్రజల మీద ఉండాలని కోరారు. మండలం సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని అల్లాను ప్రార్థించారు. ఈ ఇఫ్తార్‌విందును ఏర్పాట్లలో పలువురు వైస్సార్సీపీ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం

ఆత్మకూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త ; వేసవి కాలంలో ప్రమాదవశాత్తు జరిగే అగ్నిప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు అగ్నిమాపకశాఖ అధికారి భీమడు నాయక్ పేర్కొన్నారు.బుధవారం ఆత్మకూరు పట్టణం లోని అగ్నిమాపక వారోత్సవ సందర్భంగా నంద్యాల టర్నింగ్,రహమానియా సెంటర్‌మరియు గౌడ్ సెంటర్ లలో అగ్ని మాపక కరపత్రాలను పంచుతూ గౌర్నమెంట్ హస్పటల్ నందు అగ్నిమాపక విన్యాసాలు ప్రదర్శిస్తూ అగ్నిమాపక కరపత్రాలను పంచుతూ,అగ్ని ప్రమాదాలు జరిగిన పుడు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవలేనో డాక్టర్ క్.నర్సులకు,పేసెంట్లకు వివరించి పురపాలక ప్రజలకు వివరించడమైనది.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు అగ్నిమాపక కేంద్రాధికారి బి. భీముడు నాయక్ మరియు వారి సిబ్బందితో కలిసి పాల్గొనడమైనది.

## మానమ్మకం నీవ్వే జగన్ అన్నా

ఆత్మకూరు ఏప్రిల్ 19 ప్రభాతవార్త : శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం సిద్దాపురం సచివాలయ పరిధిలోని నాగలూటి గూడెం గ్రామంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఆదేశాలమెరకు జగన్ అన్ననే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా సచివాలయ కన్వీనర్ ఆద్వర్యంలో ప్రతి కుటుంబం దగ్గరకు వెళ్ళి గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం వ్యత్యాసం తెలియజేస్తు, ప్రభుత్వ పదజకాలు తెలియజేస్తు, ప్రతి కుటుంబం అనుమతితో మా నమ్మకం నీవే జగన్ అన్నా స్టికర్లు అతికించుకుంటు కొనసాగుతున్నా కార్యక్రమం మా నమ్మకం నీవ్వే జగన్ అన్నా అంటు ప్రచారం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో శివశంకర్ నాయక్,అంకన్న,మహేష్, మహేంద్ర,లింగన్న,గ్రామ సర్పంచ్, నాయకులు ప్రజాప్రతినిదులు, సచివాలయ కన్వీనర్లు,గృహసారదులు వాలెంట రీలు, కార్యకర్తలు పాల్గోనడం జరిగింది.

## పోలీసుల అదుపులో విద్యుత్ మోటర్ల దొంగలు ?

జూపాడుబంగ్లా, ఏప్రిల్ ,19 ప్రభాతవార్త :

జూపాడుబంగ్లా మండలంలోని ఆయా గ్రామాల్లో గత రెండు నెల నుండి వరుసగా వ్యవసాయ విద్యుత్ మోటర్ల చోరీ కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం. అదుపులో వున్న దొంగలను పోలీసులు తమదైన శైలిలో విచారిస్తున్నట్లు సమాచారం. మండలంలోని తంగడంచ, తరిగోపుల, తూడిచెర్ల, పారుమంచాల తదితర గ్రామాల్లో రైతులు వ్యవసాయ బావుల వద్ద అమర్చిన విద్యుత్ మోటర్లు, కరెంట్ తీగలు గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడడంతో రైతులు బెంబేలెత్తిపోతున్నారు. అదే విదంగా మెకానిక్ షాపుల వద్ద ఉంచిన విద్యుత్ మోటర్లు సహితం దుండగులు అపహరించుకుని పోయారు. వీటితోపాటుగా ఇనుప గరండాలు, రేకులు, కళ్లాలో తూకం వేసిపెట్టుకున్న కందుల బస్తాలు కూడా చోరీకి గరైయినట్లు బాదితులు స్థానిక పోలీసుస్టేషన్లో ఫిరా ్యదు చేశారు. అదుపులోకి తీసుకున్న ముగ్గురు దొంగల్లో ఒకరు పి.లింగాపురం గ్రామానికి చెందిన వ్యక్తిగా, మరో ఇద్దరు దోర్నాలకు చెందిన వారుగా పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. ఎట్టకేలకు విద్యుత్ మోటర్ల దొంగలను పోలీసులు పట్టుకోవడంతో పోయిన మోటర్లు, కరెంట్ తీగలు రికవరీ అవుతాయని రైతులు ఆశిస్తున్నారు. అయితే నిదింతుల తరుపున కొంత మంది రాజీ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.దీంతో రైతులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికి మోటర్ల దొంగలను నుండి సొమ్మును పోలీసులు రికవరీ చేస్తారా లేదా అన్నది వేయి డాలర్ల ప్రశ్న.

## ఈద్గా వద్ద స్థలాన్ని పరిశీలించిన చైర్మన్

నందికొట్కూరు,ఏప్రిల్ 19,ప్రభాతవార్త: పవిత్రమైన రంజాన్ పండుగ రోజున ముస్లిం సోదరులు ప్రార్థనలు చేసుకునేందుక ఈద్గా వద్ద చేయవలసిన ఏర్పాట్లపై మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, కమీషనర్ పి.కిషోర్ స్థలాన్ని పరిశీలించారు. బుధవారం కర్నూలు రోడ్డులోని ఈద్గా, ప్రార్థన మైదానంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తామని, అలాగే ప్రార్థన జరిగే మసీదుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని వారు తెలిపారు. కౌన్సిలర్లు హామీద్‌మియ్య, చాంద్‌బాష, మాజి కో-ఆప్షన్ మెంబర్ జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వం

పగిడ్యాల, ఏప్రిల్ 19, ప్రభాతవార్త : కే ంద్రప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని సిపిఐ మండల కార్యదరి ్శ అబ్దుల్ మజీద్, ఇస్మాయిల్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన పగిడ్యాలలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలుఅవలంభిస్తుందనీ అరోపించారు.దేశాన్ని చీకటిమయంగా మారు స్తూ పరిపాలిస్తుందన్నారు. బిజెపి పార్టీ నుంచి దేశాన్ని కాపాడుకోవలసి అవసరం ఎంతైనావుందన్నారు. విపరీతైన గ్యాస్ ధరలు, పెట్రోలు ధరలు, నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు.రైతులు పండించిన పంటలకు మాత్రం గిట్టుబాటు ధరకల్పించడంలేదనీవిమర్శించారు. మోడీ హటావో దేష్ కీ బచావో సమయం అసన్నమైందన్నారు. అందరు సమక్యమై సంఘటితంగా పోరాటం చేయాలనీ అబ్దుల్ మజీద్, ఇస్మాయిల్ అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రహిమాన్, రమణ, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## మే 31న జరుగు మాలల సింహ గర్జన సభను జయప్రదం చేయండి

ఆలూరు,ఏప్రిల్ 19,ప్రభాతవార్త : మే 31న జరుగు మాలల సింహ గర్జన సభను జయప్రదం చేయాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది అన్నారు. బుధవారం ఆలూరు తాలుక మాలమహానాడు ముఖ్యకార్యకర్తల సమావేశం పట్టణంలోని స్థానిక వాసవి కళ్యాణమండపం నందు హత్తి బెళగల్ ఈరన్న అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు మహానంది మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 90లక్షల మంది మాలల జనాభా ఉన్నారని ఆలూరు తాలుకలో సుమారు 24వేలు ఓటర్లు ఉన్నారన్నారు. రాష్ట్రంలో 21మంది ఎమ్మెల్యేలు,ముగ్గురు ఎంపిలు,ముగ్గురు మంత్రులు మాలలు ఉన్నారని కానీ ఆలూరు తాలుకలో వివిధ రాజకీయ పార్టీలు మాలలకు సరైన ప్రాధాన్యత ఇవ్వకుండ నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. మాలలను చైతన్య పరచడం కోసం మాలల సింహగర్జన మే 31వ తేదీన బహిరంగ సభ ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే తాలుకలో దళితులపై దాడులు,అత్యాచారాలు ,మానభంగాలు పెరిగిపోతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసివేసినటువంటి ఎస్‌సిలకు సంబంధించినటువంటి 23స్కీంలను కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమ్మరిచేడు వీరేష్,మొలగవల్లి నాగరాజు,వన్నూరప్ప,గోపాల్,భరత్, మల్లయ్య, వీరభద్ర,వెంకటేష్,రామాంజి, ఈరన్న,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## లింగనిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరం

-ఆరోగ్యశ్రీ పథకంలో అవకతవకలు జరిగితే అసుపత్రులను సీజ్ చేస్తాం

నంద్యాల హాస్పటల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్తః నంద్యాల జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రుల వ్యవహారంలో రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని ఆరోగ్యశ్రీ పథకంలో అవకతవకలకు పాల్పడితే ఆసుపత్రులను సీజ్‌చేస్తామని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా.రాగిరి వెంకటరమణ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రమైన ప్రభుత్వాసుపత్రి కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలతో ప్రతే ్యక సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేసుల



నుంచి ఎటువంటి రుసుం వసూలు చేయకూడదని ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో రిజిస్టర్ కాని ప్రైవేట్ ఆసుపత్రులు చాల ఉన్నాయని వాటన్నింటిని వెంటనే రిజిష్టర్ చేసుకోవాలని లేనిచో దాడులు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఉన్నటువంటి స్కానింగ్ సెంటర్లలో డాక్టర్లు రాసే చిటీలమీద, బిల్లుల మీద లింగనిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. జిల్లా చాల స్కానింగ్ సెంటర్లలో ఇటువంటి అవకతవకలు జరుగుతున్నాయని మా దృష్టికి వచ్చిందన్నారు. లింగనిర్ధారణ చేయడం నేరమని ప్రజలకు అర్థమయ్యే రీతిలో పోస్టర్‌ను స్కానింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో నెట్‌వర్కు అసుపత్రుల డాక్టర్లు, ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ శ్రీదర్, డెమో రవీంద్రనాయక్, వంశీ, డెమో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు కుండలు పంపిణి

బండిఆత్మకూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్తః మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నజరా రమాదేవి అధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు. ఎంపిడిఓ వాసుదేవగుప్తా 0-05 వయస్సు గల వారి డేటా, అధార్ క్యాంపు డ్రైవ్ గురించి అంగన్‌వాడీ కేంద్రాల వారికి అవగాహన కల్పించారు. తదనంతరం మండలంలోని 48 అంగన్‌వాడీ కేంద్రాలకు మంచినీటి కుండలను సొంత నిధులతో మండలాధ్యక్షులు దేరెడ్డి సంజీవరెడ్డి పంపిణి చేశారు. ఎంపిపి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు భోజనానికి వచ్చే గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు వేసవి ఎండల కారణంగా వారికి చల్లటి నీరు అందించాలని ఉద్దేశ్యంతో 48 అంగన్‌వాడీ కేంద్రాలకు 50 కుండలను పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమ ంలో మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## అదాని,బడా కార్పరేట్‌లకు ఊడిగలు చేస్తున్న బిజేపి

కోవెలకుంట్ల,ఏప్రిల్ 19,ప్రభాతవార్త : కేం ద్రములోని బిజేపి ప్రభుత్వం దేశములోని బడాకార్పరేట్‌లకు, అదాని లాంటి వారికి ఊడిగలు చేస్తుందని సిపియం డివిజన్ కార్యదర్శి యం.సుదాకరరెడ్డి అరోపించారు. కేంద్రములోని బిజేపిప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేఖ,నిరంకుశ, మతోన్మాదాలను నిరశిస్తుం బుదవారము స్థానికి యంయంకాంపౌండు, శ్రీరాంనగరుల్లో సిపియం కార్యదర్శి సుదాకరరెడ్డి నేతృత్వంలో ప్రచార బేరి



నిర్వహించారు. ఈసందర్బముగా అయన మాట్లాడుతూ అదాని లాంటి వారికి బిజేపి ఊడిగలు చేస్తున్న మనందరి ఉమ్మడి సంపదగా ఉన్న బ్యాంకుల్ని మనమే కట్టిన పన్నులతో నిర్మించిన ప్రభుత్వం రంగ పరిశ్రమలను ఓడలేవులను అఖరికి అందరికి అన్నం పేట్టే వ్యవసాయాన్ని సైతముకార్పరేటల్లకు దారదత్తం చేస్తుందని చెప్పారు. మోడీ ప్రభుత్వం మరింత వేగముగా అడవులను,భూములను, విద్యుత్ ప్రాజెక్టులనుగనులను కార్పరేట్‌లకు అక్రమంగా కట్టబెట్టుతున్నది కాని పేదలకుఏమో ప్నెటోలు, డిజల్‌గ్యాస్ లాంటివి పెంచుతూ పోతూ మన జీవితాల్లోమంటలురాజేస్తుంది అలాగే నిరుదో ్యగులసమస్యలు దళితులు గిరిజనులు మైనార్టిలపై దాడులు పెరిగాయని కులద్వేశం పెత్తందారితనము పెరిగాయని చెప్పారు. అలాగే అంద్ర రాష్ట్రంలో ప్రాజెక్టుల,విషయంలో పరిశ్రమల విషయంలో జియస్‌టినిదుల విషయంలో అన్యాయం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోక పోవడముపూర్తి అన్యాయమని అరోపించారు.

## ప్రజావ్యతిరేక నిరంకుశ మతోన్మాద మోడీని ఓడించండి

ఆత్మకూరు ఏప్రిల్ 19 ప్రభాతవార్త : ఆత్మకూరు పట్టణం నందు సిపిఐ పార్టి ఆద్వర్యంలో దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. ప్రతి వ్యక్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయవలసిన సమయం వచ్చింది. దీనిపై ప్రజలను చైతన్యం చేయడం కోసం ప్రచార ఆందొళన చేపడుతున్నామని సిపిఐ పార్టి జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు, సహయ కార్యదర్శి బాబా పకృద్దీన్, సిపియం పార్టి పట్టణ కార్యదర్శి ఏ రణదీర్ పట్టణ నాయకులు ఎన్ స్వాములు,సిపిఐ కార్యదర్శి కే. శ్రీనువాసులు అన్నారు. ఆత్మకూరు పట్టణం నందు ప్రచారయాత్ర సంగమేశ్వర సర్కిల్ నుండి వెంగళరెడ్డినగర్,అర్బన్ కాలని,పద్మావతి స్కూల్ ఏరియా తోటగేరి మీదగా గాంధిబొమ్మ విగ్రహం వరకు నిర్వహిచడం జరిగింది. ఈ కార్యక్రమం సిపిఎం పార్టి పట్టణ నాయకులు షేక్ ఇస్మాహిల్ అద్యక్షతన జరిగింది.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజావ్యతిరేక నిరంకుశ మతోన్మాద నరేంద్ర మోడీని ఓడించండి అంటు ప్రజలకు పిలుపునిచ్చారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది అనేక ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్నారు ఎల్ఐసి,ఓడరేవులను, ఆకరికి అన్నాం పెట్టె వ్యవసాయాన్ని కూడ కార్పొరేట్లకు దారాదత్తం చేస్తుంది,నిత్యవసర వస్తువుల ధరలు గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలు సామాన్యప్రజలకు అందుబాటులో లేని విదంగా నరేంద్ర మోడి ప్రభుత్వం చేస్తుంది. కులం మతం పండుగలను కూడా కలుషితం చేశారని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపియం పార్టి నాయకులు డి. రామ్‌నాయక్,సద్దాం హుషన్ దినేష్,వీరన్న శివుడు, ప్రసాద్ మహిళా సమాఖ్య నాయకురాలు స్వాతి, తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్‌సి కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలి

మాధవరం(మంత్రాలయం),ఏప్రిల్ 19,ప్రభాతవార్త: మండల పరిధిలోని మాధవరం గ్రామ ఎస్‌సి కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అంజిబాబు,సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం గ్రామంలోని సచివాలయం వద్ద ఎస్‌సి కాలనీ వాసులతో కలిసి ఖాళీ బిందెలతో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగభద్ర నది గ్రామసమీపంలోనే ప్రవహిస్తున్నా గ్రామంలో తాగునీటి సమస్య ఉండడం చాలా దురదృష్టకరమన్నారు.దశాబ్దాలుగా గ్రామంలో తాగునీటి సమస్య ఉన్నా నాయకులు,అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్‌సి,ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులతో కాలనీలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు.ప్రస్తుతానికి తాత్కాలిక ఏర్పాట్లు చేసి సమస్యను పరిష్కరించాలన్నారు.అనంతరం పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్‌కు వినతిపత్రం సమర్పించారు.తాగునీటి సమస్యను వారం రోజుల్లోగా పరిష్కరిస్తామని పంచాయతీ కార్యదర్శి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జయరాజు,మారెప్ప,సురేష్,వీరేష్,నాగప్ప,బాబురావు,మధుకుమార్,సామేల్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళపై దాడి చేసి గాయపరిచి,కులంపేరుతో దూషించిన వారిపై కేసు నమోదు చేయాలి

మద్దికెర,ఏప్రిల్ 19,ప్రభాతవార్త : మండల పరిధిలోని ఎం అగ్రహారం గ్రామంలో ఎరుకల కమ్యునిటీకి చెందిన నాగలక్ష్మిపై దాడి చేసి గాయపరిచి,కులంపేరుతో దూషించిన కురువ నరసప్ప కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని జిల్లా ఎస్‌సి,ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు ఎరుకల రాజు,ఏపి గిరిజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోటా రాముడు,కర్నూలు జిల్లా ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కావేటి మద్దిలేటి,నంద్యాల జిల్లా ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మేడసారి గోపాల్,డోన్ ఎరుకల హక్కుల పోరాట సమితి చౌటా రామయ్య సేవా నాయక్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ ఎరుకల నాగలక్ష్మి అనే మహిళపై అదే గ్రామంలో బిసి కులానికి చెందిన కురువ నరసప్ప,కురువ రాంబాబు,కురువ సాయి,కురువ రాంబాబు భార్య కుటుంబ సభ్యులందరు కలిసి ఎరుకల నాగలక్ష్మిపై పళ్లు ఊడేటట్లు మూకుమ్మడిగా దాడి చేయడం జరిగింది. ఎరుకల నాగలక్ష్మి భర్త అడ్డుపడితే ఎరుకల జయకృష్ణపైన కూడా దాడి చేయడం జరిగిందన్నారు. అసలు దాడి ఎందుకు జరిగిందంటే అగ్రహారం గ్రామంలో పందులు ఉండకూడదు మీరు గ్రామంలో ఉండకూడదు ఎరుకల నా కొడకా అంటూ,నాగలక్ష్మిని నానా దుర్భాషలాడి గాయపరిచారని మండిపడ్డారు. స్వాతంత్ర్యం వచ్చి 75సం॥లు అయినా పల్లెల్లో ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయని,ప్రభుత్వం,న్యాయ స్థానాలు పల్లెల్లో మీటింగ్‌లు పెట్టి చట్టాల గురించి వివరించినా అగ్రకులాల వారిలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. ఈ విషయంలో పోలీసు వారు చర్య తీసుకుని కురువ నరసప్ప అతని కుటుంబ సభ్యులపైన ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటి కేసు నమోదు చేసి మహిళపై దాడి జరిగినందుకు సెక్షన్ 354,307ప్రకారం కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## వేసవిలో పాడిగేదెల పెంపకంపై అవగాహన

శిరివెళ్ల, ఏప్రిల్ 19, ప్రభాతవార్తః మండల పరిధిలోని అయా గ్రామాల పాడి పరిశ్రమ గల రైతులు ప్రస్తుత వేసవి కాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని దస్తగిరి పిలుపునిచ్చారు. స్థానిక పశువైద్యశాలలో పాడిపశువులు, గేదెలు, అవులు, మేకలు, గొర్రెలపెంపకం దార్లకు పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈసందర్భంగా పశువైద్యాధికారి దస్తగిరి మాట్లాడుతూ అధిక ఎండల వల్ల పాడిపశువులు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. పశుగ్రాసం మెపుకునేందుకు వెళ్లినా మధ్యాహ్న సమయంలో చెట్లనీడలో సేదతీర్చుకోవాలన్నారు. చల్లని నీటితో కడుగుతూ అధిక నీరు సేవించేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధిక ఎండలు, అధిక ఉష్ణోగ్రత పశుపోషణ ఉత్పత్తి, పునరుత్పత్తిపోషణపై తీవ్ర ప్రభావం చూపుతాయని ఈసందర్భంగా పాడిపరిశ్రమ రైతులకు తెలిపారు.

## దళితులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

- ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ

తుగ్గలి,ఏప్రిల్ 19,ప్రభాతవార్త : దళితులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాబోయే 2024ఎన్నికల్లో మాదిగలకు వైసిపి,టిడిపి పార్టీలు 18అసెంబ్లీ స్థానాలు,2పార్లమెంట్ స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. 2014లో చంద్రబాబునాయుడు సిఎం కావడానికి 80శాతం ఓట్లు మాదిగలు వేయడం వల్లే టిడిపి ప్రభుత్వం ఏర్పడిందన్నారు. అలాగే 2019లో వైసిపి పార్టీకి మాదిగలు 80శాతం ఓట్లు వేయడంతో వైసిపి ప్రభుత్వం ఏర్పడిందన్నారు. రాజకీయ పార్టీలు మాదిగలతో ఓట్లు వేయించుకుంటున్నారు తప్ప మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడంలో విఫలమయ్యాయన్నారు. మాదిగలకు వైసిపి జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్ష పదవుల్లో 22జిల్లా అధ్యక్షుల స్థానాలు మాలలకు కేటాయించి 7స్థానాలు మాత్రమే మాదిగలకు కేటాయించడం రాజకీయ వివక్షత కాదా..అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం ఏర్పడి 4ఏళ్లు అయినప్పటికీ మాదిగల చిరకాల వాంఛకోరిక అయినటువంటి ఎస్‌సి వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో తీర్మాణించి కేంద్ర ప్రభుత్వానికి పంపి వర్గీకరణ బిల్లును ఏకపక్షంగా ఆమోదం తెలిపి 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు ప్రధాని మోడీని ఒప్పించడంలో సిఎం జగన్ సుముఖంగా ఉండకపోవడం భాదాకరమన్నారు. ప్రధాని మోడీ 2014లో తిరుపతి వెంకన్న సాక్షిగా కేంద్ర ప్రభుత్వం ఏర్పడిన వందరోజుల్లోనే ఎస్‌సి వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఏకపక్షంగా ఆమోదం తెలిపి మాదిగ మాదిగ ఉపకులాలకు రిజర్వేషన్ ఫలాలు అందించి అభివృద్ధికి తోడ్పాటు కల్పిస్తామని హామీ ఇచ్చి మాదిగలను విస్మరించడం అణిచివేయడమే కాదా అని నిలదీశారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్‌సి వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. మాదిగలు విద్య,వైద్యం,ఉద్యోగ,ఆర్థిక సంక్షేమ పరిశ్రమ రాజకీయ రంగాల్లో సామాజిక న్యాయం చేసేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. కులవివక్షత అంటరానితనం నిర్మూలనకు జస్టిస్ పున్నయ్య కమీషన్ సిఫారసులు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను సాగనంపుదాం.. దేశాన్ని కాపాడుకుందాం..!

దేవనకొండ,ఏప్రిల్ 19,ప్రభాతవార్త : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను సాగనంపుదాం..దేశాన్ని కాపాడుకుందామని.. సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ దేశాయ్,జిల్లా కార్యవర్గ సభ్యులు బి వీరశేఖర్,సిపిఐ మండల కార్యదర్శి నరసరావు,సిపిఐ మండల సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం సిపిఐ,సిపిఎం పార్టీల ఆద్వర్యంలో చేపట్టిన ప్రచారభేరి పాదయాత్ర మండల పరిధిలోని పొట్లపాడు, కుంకనూరు,మాచాపురం,పి కోటకొండ గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల భాదలు,అవస్థలు అర్థం చేసుకోవడం లేదన్నారు. ధరలు విపరీతంగా పెంచేసి, ప్రజలు బ్రతకలేని దుస్థితి నెలకొల్పాయని వారు తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రైవేటుపరం చేస్తూ ఆదాని,అంబానీలకు ఊడిగం చేస్తున్నాయని విమర్శి ంచారు. ప్రజల మధ్య చిచ్చుపెడుతు మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారన్నారు. గ్రామాల్లో కూలీలకు ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వెళ్లి ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి వ్యతిరేకంగా ఎవరైనా మాట్లాడితే వారి మీద కేసులు బనాయిస్తూ వారిని ఇబ్బందులకు గురి చేస్తూ నిరంకుశ పాలన కొనసాగిస్తున్నాయన్నారు. అందుకోసమే తాము ప్రజలను చైతన్య పరిచే దిశగా ఈ ప్రచార భేరి కార్యక్రమం చేపట్టామని దీనికి ప్రజలందరు మద్దతు తెలియజేస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు నెట్టేకల్,నూరి,సంజన్న, మాభాష,సుభాన్, రామాంజనేయులు, భాస్కర్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యున్నతే ధ్యేయంగా అధ్యాపకులు మార్గదర్శకంగా ఉండాలి

: ఉత్తమ సేవలకు ప్రశంసలు

నంద్యాల విద్య, ఏప్రిల్ 19, ప్రభాతవార్తః ఇంటర్ విద్యలో విద్యార్థులకు అనేక మెలకువలు తెలిపి వారి అభ్యున్నతే ధ్యేయంగా పనిచేయాలంటే అధ్యాపకులు మార్గదర్శకంగా నిలవాల్సిన అవసరం ఉందని ఆర్ఐఓ గురువయ్యశెట్టి డివిఇఓ జమీర్ బాషలు పేర్కొన్నారు. బుధవారం ఇంటర్మీడియట్ పరీక్షల పేపర్లు దిద్దే కార్యక్రమంలో మూల్యాంకణానికి వచ్చిన పదవీ విరమణ చేసిన అధ్యాపకులకు ఘనంగా సన్మానించారు. కరోనా సమయంలో పదవీ విరమణ చేసిన ఆంగ్ల లెక్షరర్ పిఎస్ జస్టిన్‌ను ఘనంగా సన్మానించారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో జస్టిన్ ఎంతో కృషిచేశారని అనాటి కలెక్టర్లు అయిన సాయి ప్రసాద్, విజయ్‌మోహన్ ఉత్తమ ఉపాధ్యాయ, అధ్యాపక అవార్డులను సాధించాడని 2021లో ఎంఎల్‌వి సంస్థ ప్రతిభా అవార్డును సాధించారన్నారు. 2009లో సంభవించిన కర్నూలులోని వరదల్లో వీధుల వెంట ఉత్తమ సేవలను అందించి అనాటి కలెక్టరు ముఖేష్‌కుమార్ మీనాతో ప్రశంస పత్రాన్ని అందుకున్నాడన్నారు. అధ్యాపక వృత్తి ప్రస్తుత పరిస్థితుల్లో చాల నిబద్ధతతో కూడుకుందని పేర్కొన్నారు. సమావేశంలో శంకర్ ప్రసాద్, మద్దిలేటి అంథోని రాజ్, డా.ప్రతిమారాయ్, రాధిక, జయకర్ చంద్రశేఖర్, మధన్ తదితరులు సన్మానించారు.

## కురువలను అవమానపరిచిన లోకేష్

- కర్నూలు జిల్లా కురువ సంఘం ఆగ్రహం

ఆదోనిలీగల్, ఏప్రిల్19, ప్రభాతవార్త ; నారా లోకేష్ కురువలను అవమానపరిచాడని కర్నూలు జిల్లా కురువ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కె.కిష్టన్న, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గుడిసె శివన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కె.రంగస్వామి, జిల్లా కోశాధికారి కె.సి.నాగన్న, నగర అధ్యక్ష కార్యదర్శి తవుడు శ్రీనివాసులు, బి.రామకృష్ణలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పత్తికొండ నియోజకవర్గం, ఆలూరు నియోజకవర్గంలో కురువలు అధికంగా ఉండడంతో వారితో సమావేశం ఏర్పాటుకు సన్నద్ధం చేయగా, ఆయా ఇన్‌చార్జిలు ససేమిరా అనడంతో పత్తికొండలో లోకేష్‌తో కురువల ముఖాముఖీ ఏర్పాటు చేయలేదన్నారు. అలాగే ఆలూరు నియోజకవర్గంలో గత సాయంకాలం 5 గంటలకు అలారుదిన్నె క్రాస్ వద్ద కురువలతో సమావేశం ఉందని చెప్పిన నాయకగణం మళ్లీ రద్దు చేయడంలో అంతరార్థం ఏమిటో అర్థం కాలేదన్నారు. ఇది నిజంగా కురువలను అవమానపరచడమేనని చెప్పారు. కురువలు నారా లోకేష్‌తో తమ సమస్యలు చెప్పుకోవడానికి అవకాశం లేకుండా ఆలూరు, పత్తికొండ ఇన్‌చార్జిలు విశ్వప్రయత్నాలు చేశారన్నారు. పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాలతో పాటు కర్నూలు జిల్లాలో పత్తికొండ, ఆలూరు, ఎమ్మిగనూరులలో నంద్యాల జిల్లా పాణ్యం, నందికొట్కూరులలో అత్యధిక ఓట్లు కలిగిన కురువలు లేకుండా ఒక్క నియోజకవర్గమైనా గెలవడం టీడీపీకి చేతనవుతుందా అని ప్రశ్నించారు. పత్తికొండ, ఆలూరు నియోజకవర్గంలోని కురువలు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## క్షయవ్యాధిపై అవగాహన సదస్సు

కొత్తపల్లి,ఏప్రిల్ 19,ప్రభాతవార్త: మండల పరిధిలోని నాగంపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం కూలీలకు గోకవరం ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై సూపర్‌వైజర్ చెరుకు రవికుమార్ అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు గుట్కా, పొగాకు, సిగరెట్ త్రాగడం వలన క్షయవ్యాధి వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. అలాగే ఎండలు తీవ్రంగా ఉన్నాయని వడదెబ్బ నుండి కాపాడు కునేందుకు చల్ల పానీయాలు, మజ్జి, కొబ్బరిబొండాలు వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని ఉపాధి పనులు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజగోపాల్, ఉపాధి కూలీలు, మేటీలు పాల్గొన్నారు.

## శ్రీమఠానికి కెజి వెండి విరాళం

మంత్రాలయం,ఏప్రిల్ 19,ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి కర్ణాటక రాష్ట్రం,హుళిగి పట్టణానికి చెందిన నాగరాజు అనే భక్తుడు ఒక కెజి వెండిని విరాళంగా ఇచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు బుధవారం విలేకరులకు తెలిపారు.ఈ వెండి సుమారు రూ.76,000 విలువ ఉంటుందన్నారు.వెండిని సమర్పించిన భక్తుడిని శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

## ఎద్దుల బండలాగు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



గూడూరు,ఏప్రిల్ 19, ప్రభాతవార్త : పట్టణంలో వెలసిన శ్రీ తిమ్మగురుడు స్వామి జాతర ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఎద్దుల బండలాగు పోటీలను బుధవారం కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ ప్రారంభించారు. ఆయా ప్రాంతాల నుంచి 10 జతల ఎద్దులు పాల్గొన్నాయి. పోటీలల్లో గెలుపొందిన వాటికి నిర్వాహకులు నగదు ప్రోత్సాహకాలను అందించారు. ఈ పోటీలలో మొదటి స్థానాన్ని కర్ణాటక రాష్ట్రం బాలకందొడ్డి గ్రామానికి చెందిన ఖజాహుస్సేన్‌కు చెందిన ఎద్దులు గెలుపొందాయి. వీటికి రూ.50వేలను గూడూరు నగర పంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు అందజేశారు. అలాగే రెండవ స్థానం సాధించిన అనంతపురం జిల్లా ఉప్పుచర్ల గ్రామం గోవిందుకు చెందిన ఎద్దులకు రూ.40వేలను నగర పంచాయతీ వైఎస్ చైర్మన్ అస్లాం అందించారు. అదే విధంగా మూడవ స్థానం నంద్యాల జిల్లాకు చెందిన టి.హుస్సేనాపురం గ్రామానికి చెందిన రామసుబ్బారెడ్డికి చెందిన ఎద్దులు గెలుపొందాయి. వీటికి కెడిసిసి డైరెక్టర్ పత్తిరంగడు రూ.30వేలను అందించారు. నాల్గవ స్థానం అనంతపురం జిల్లా పి.ఆర్ పల్లే గ్రామానికి చెందిన శివకోతి ఎద్దులు గెలుపొందాయి. వీటికి జిల్లా ప్రచార కర్త ఎల్.వెంకటేశ్వర్లు రూ.20వేలను అందించారు. అలాగే ఐదవ స్థానంను నంద్యాల జిల్లా చిన్న కానాలగుండం గ్రామానికి చెందిన నారాయణరెడ్డికి చెందిన ఎద్దులు గెలుపొందాయి. వీటికి వైకాపా నాయకులు శ్రీకాంత్ రూ.10వేలను అందించారు. అలాగే ఆరవ స్థానంకు నంద్యాల జిల్లా మదన్‌మోహన్‌రెడ్డికి చెందిన ఎద్దులు గెలుపొందాయి. వీటికి రూ.5వేలను అందించారు. ఈ కార్యక్రమంలో రెండవ వైఎస్ చైర్మన్ లక్ష్మన్న,మునగాల సర్పంచు రామాంజినేయులు, వైకాపా నాయకులు మద్దిలేటి,నందకిశోర్,మూలగేరి రంగడు,పాములశివ,అబీబ్, నయూమ్, లక్ష్మీకాంతరెడ్డి, దండుశీను,విజయుడు,ఖాదర్‌భాష,షేక్షా వలి తదితరులు పాల్గొన్నారు.

## పూడిక పనులను వర్షాలు ప్రారంభమయ్యేలోగా పూర్తి చేయాలి - ఎంపిడివో

బేతంచెర్ల,ఏప్రిల్19,ప్రభాతవార్త: భూగర్భ జలాలను పెంచేందుకు చెరువులు,కుంటల్లో జరిగే పూడిక పనులు వర్షాకాలం ప్రారంభమయ్యేలోగా పూర్తి చేయాలని ఎంపిడివో వెంగన్న ఉపాధి హామీ కూలీలను,సిబ్బందిని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని ఆర్ బుక్కాపురం గ్రామ పరిధిలోని సోమ్‌పురం కుంటలో జరుగుతున్న పనులను బుధవారం ఎంపిడివో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ప్రతి రోజు ఉదయం 6గంటల నుండి 10గంటల్లోగా పని ముగించుకోవాలని ఆదేశించారు.వర్షాకాలం వర్షాలు మొదలయ్యేలోగా కుంటల్లోని పూడికతీసే పనులు పూర్తి చేయడం వల్ల రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని భూగర్భ జలాలు పెరిగేందుకు అధిక శాతం అవకాశం ఉంటుందని కలెక్టర్ సూచించినట్లు ఆయన తెలిపారు.కూలీలు ఎండలను దృష్టిలో పెట్టుకుని పని ప్రాంతాల్లో వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఆయనతోపాటు ఏపీవో శేషన్న,టీఏ మోహన్,ఎఫ్ఏలు,ఉపాధి కూలీలు ఉన్నారు.

## శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి శతసంవత్సర మహోత్సవం

బనగానపల్లెరూరల్,ఏప్రిల్19,ప్రభాతవార్త: బనగానపల్లె నియోజకవర్గం పరిధిలోని కొలిమిగుండ్ల మండలం తిమ్మనాయునిపేట గ్రామానికి చెందిన ఆర్యవైశ్యులు ఆ గ్రామంలోని అమ్మవారిశాల నందు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి శతసంవత్సర కుంబాభిషేక మహోత్సవాన్ని ఈనెల 21,22,23 తేదిల్లో ఘనంగా నిర్వహించనున్నారు.ఈ మేరకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సోదరుడు,బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిని వారి స్వగృహం నందు బుధవారం ఆ గ్రామ ఆర్యవైశ్యులు కలిసి ఆహ్వాన పత్రికను అందించి ముఖ్య అతిథిగా హాజరుకావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు,ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య,సుధాకర్‌శెట్టి, బాలసుబ్రహ్మణ్యం,బాలు తదితరులు పాల్గొన్నారు.

## దానగుణాన్ని పెంపొందించేది రంజాన్ పండుగ

బనగానపల్లెరూరల్,ఏప్రిల్19,ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని సహారా ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గత ఏడు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం పవిత్ర రంజాన్ మాసంలో రంజాన్ తోఫాను పంపిణీ చేయడం జరుగుతుంది.ఇందులో భాగంగానే బుధవారం పట్టణంలోని 70 మంది పేద ముస్లింలకు రంజాన్ తోఫాను అందించడం జరిగిందని సహారా ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా సొసైటీ ప్రెసిడెంట్ ఎస్.అబ్బాస్‌హుస్సేన్ మాట్లాడుతూ ఈ రంజాన్ తోఫాలో 5కేజిల సన్నబియ్యం,30గ్రాముల మోడీ టీ పొడి మరియు రూ.500ల నగదును అందజేయడం జరిగిందన్నారు.అదే విధంగా పవిత్ర రంజాన్ మాసం ప్రతిఒక్కరు ఘనంగా జరుపుకోవాలని రంజాన్ పండుగ అంటే దానధర్మాల పండుగ అని ప్రతిఒక్కరు దానగుణం అలవర్చుకోవాలని ఆయన తెలిపారు. కేఎండీ ఖాజా హుస్సేన్,ఎస్.సమిఉద్దిన్,ఎస్.ఫైజుల్లా, ఎస్.హాజీవలి, ఎస్.మహబూబ్ బాషా,ఎస్.జిలాన్,మోడీ మార్కెటింగ్ ఆఫీసర్ ఎస్.అన్వర్,కలాం తదితర సభ్యులు పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగన్ మా భవిష్యత్తు నువ్వే జగనన్న

బనగానపల్లె,ఏప్రిల్19,ప్రభాతవార్త: బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని టంగుటూరు గ్రామంలో వైసీపీ నాయకులు లింగాల పెద్దశివారెడ్డి,గాలి హనుమంతరెడ్డి,వంగాల సురేష్‌కుమార్‌రెడ్డి,కానాల నాగేశ్వరరెడ్డిల అధ్యక్షతన మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఇందులో భాగంగానే కన్వీనర్ల ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను ఆవిష్కరించారు.అదే విధంగా ఇంటింటికి వెల్లి మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ అలాగే గత ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన అభివృద్ధిని అదే విధంగా ఈ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు అర్ధమయ్యేలా వివరించారు.అనంతరం ఐదు ప్రశ్నలతో కూడిన బుక్‌లెట్‌ను అందిస్తూ ప్రతి ఇంటి దగ్గర మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో అందిస్తున్న లబ్దిని వారికి వివరించారు.అలాగే ప్రతి ఇంటికి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను గృహసారథులు,వలంటీర్లు అతికించారు.ఈ సందర్భంగా లింగాల పెద్దశివారెడ్డి,గాలి హనుమంతరెడ్డి,వంగాల సురేష్‌కుమార్‌రెడ్డి ,కానాల నాగేశ్వరరెడ్డిలు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ఇలాగే కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాలని అదే విధంగా నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డిని చేసుకోవాలని ఆయన అన్నారు.ఈ ప్రభుత్వం పేదల పక్షపాతి అని ఇందులో భాగంగానే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయాలకు,పార్టీలకు,కులాలకు,మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో వేయడం జరుగుతుందన్నారు.ఇలాంటి ప్రభుత్వాన్ని రానున్న 2024 ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.అదే విధంగా ఈ ప్రభుత్వం పై ఎంతో నమ్మకంతో ఉన్నామని గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని కావునా వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని,బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డిలను గెలిపించుకుంటామని ప్రజలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు,గృహసారథులు,వలంటీర్లు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జామియామసీదులో ఇఫ్తారు విందు

### మసీదుకు వాటర్ డిస్పెన్సర్ విరాళం

ప్యాపిలి ఏప్రిల్19(ప్రభాతవార్త): ప్యాపిలి పట్టణంలోని జామియా మసీదుకు మాజీ సర్పంచ్ గౌసియాబేగం,, మాజీ మునిసిపల్ కమీషనర్ అంకిరెడ్డిలు బుధవారం వాటర్ డిస్పెన్సర్‌ను అందించారు. అదే విధంగా పవిత్రమైన రంజాన్ మాసంలో రోజా చేస్తున్న ముస్లీంలకు జామియామసీదులో ఇఫ్తారు విందును ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో రోజా చేస్తున్న వారికి ఇఫ్తారు విందు ఇవ్వడం పుణ్య కార్యమని పేర్కొన్నారు. మసీదుకు వచ్చే వారి కోసం వాటర్ డిస్పెన్సర్‌ను అందించామని తెలిపారు. భవిష్యత్తులో మసీదు అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామన్నారు. ముస్లీంలు రంజాన్ పర్వదినాన్ని సుఖ సంతోషాలతో చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమలో సుజాత, విజయలక్ష్మి , శాంతి, ముస్లీం కమిటి నాయకులు, సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి శతసంవత్సర మహోత్సవం

### -బీసీ ఇందిరారెడ్డిని ఆహ్వానించిన ఆర్యవైశ్యులు



బనగానపల్లెరూరల్,ఏప్రిల్19,ప్రభాతవార్త: బనగానపల్లె నియోజకవర్గం పరిధిలోని కొలిమిగుండ్ల మండలం తిమ్మనాయునిపేట గ్రామానికి చెందిన ఆర్యవైశ్యులు ఆ గ్రామంలోని అమ్మవారిశాల నందు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి శతసంవత్సర కుంబాభిషేక మహోత్సవాన్ని ఈనెల 21,22,23 తేదిల్లో ఘనంగా నిర్వహించనున్నారు.ఈ మేరకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి,రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ ఛైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డిని వారి స్వగృహం నందు బుధవారం ఆ గ్రామ ఆర్యవైశ్యులు కలిసి ఆహ్వాన పత్రికను అందించి ముఖ్య అతిథిగా హాజరుకావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు,ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య,సుధాకర్‌శెట్టి,బాలసుబ్రహ్మణ్యం,బాలు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌కార్డు కలిగిన ప్రతిఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలి

దేవనకొండ,ఏప్రిల్ 19,ప్రభాతవార్త : జాబ్‌కార్డు కలిగిన ప్రతిఒక్క కూలీకి ఉపాధి పనులు కల్పించాలని మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు,ఏపిడి పద్మావతిలు సూచించారు. బుధవారం స్థానిక సిఎల్‌ఆర్‌సి భవనంలో టెక్నికల్ అసిస్టెంట్స్,ఫీల్డ్ అసిస్టెంట్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌సి,ఎస్‌టి కుటుంబాలకు తప్పనిసరిగా ఉపాధి పనులు కల్పించాలని ఆదేశించారు. రోజువారి దినసరి వేతనం రూ.272లు వచ్చేలా పనులు చేయించాలన్నారు. ఈ సమావేశంలో ఏపిఓ కృష్ణమూర్తి,ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

హొళగుంద,ఏప్రిల్ 19,ప్రభాతవార్త : క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని కెసిటిఆర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు వీరేష్ అన్నారు. కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా శిరుగుప్ప తాలుక బండ్రాలు గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో బుధవారం ఫైనల్ మ్యాచ్ బండ్రాలు వర్సెస్ ఇంగళదహాల్ కెసిటిఆర్ జట్ల మధ్య హోరాహోరీగా జరిగింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన బండ్రాలు జట్టు 84పరుగులకు ఆల్‌ఔట్ అయ్యింది. తదుపరి ఇంగళదహాల్ జట్టు 7ఓవర్లకే విజయం సాధించింది. ఉత్తమ బౌలర్‌గా ఇంగళదహాల్ ప్లేయర్ పంపాపతి,ఉత్తమ బ్యాటర్‌గా బండ్రాలు జట్టు వీరేష్‌లు నిలిచారు. ట్రోఫీతో పాటు రూ.15వేల నగదును అందుకున్న అనంతరం కెసిటిఆర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు వీరేష్ మాట్లాడుతూ అక్కడి మేనేజ్‌మెంట్‌కు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ 2023లో వివిధ గ్రామాల్లో మూడు క్రికెట్ ట్రోఫీలు అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాగే మరిన్ని విజయాలు సాధించి అలాగే గ్రామ సమస్యలపై కూడా ముందుండి పోరాడుతూ ఆదర్శంగా నిలవాలని కోరారు.

## ఎస్‌పి కృష్ణకాంత్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఏపిడబ్ల్యుజెఎఫ్ బృందం

కర్నూలు రూరల్,ఏప్రిల్ 19,ప్రభాతవార్త : కర్నూలు జిల్లా నూతన ఎస్‌పిగా భాధ్యతలు తీసుకున్న జి కృష్ణకాంత్‌ను బుధవారం ఎస్‌పి కార్యాలయంలో ఏపిడబ్ల్యుజెఎఫ్ బృందం పూలబొకే ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్‌పి కృష్ణకాంత్ ఏపిడబ్ల్యుజెఎఫ్ బృందంతో మాట్లాడుతూ మీడియా,పోలీస్‌లు మంచి అనుసంధానంతో ఉండాలని ప్రజా సమస్యలపై ఎప్పుడైనా కలవచ్చని తమవంతు సహాయ,సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి,ఆర్గనైజింగ్ కార్యదర్శి చిన్న రామాంజనేయులు,ఏపిడబ్ల్యుజెఎఫ్ సీనియర్ నాయకులు ఫోటో జర్నలిస్ట్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు డి హుస్సేన్,జిల్లా అధ్యక్షులు వడ్డే శ్రీనివాసులు,సీనియర్ జర్నలిస్ట్ సత్యన్న, ఏపిడబ్లు వ్యజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బసప్ప,నగర ప్రధాన కార్యదర్శి నాగేంద్ర,కోశాధికారి నజీర్‌భాషా,సహాయ కార్యదర్శి సునీల్ కుమార్, ఉపాధ్యక్షుడు రమేష్,నగర నాయకులు మధుబాబు,నాగేంద్రుడు,మెట్రో టివి స్టాఫ్ రిపోర్టర్ మధు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మతోన్మాద రాజకీయాలను వ్యతిరేకిద్దాం...

### - భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

కౌతాళం, ఏప్రిల్19, ప్రభాతవార్త ; బీజేపీ మతోన్మాద రాజకీయాలను వ్యతిరేకిద్దాం... భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం సీపీఎం పార్టీ మండల కన్వీనర్ మేలిగిరి ఈరన్న, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకటేశులు, సీనియర్ నాయకులు మల్లయ్య, ఎసెఫ్ఐ మాజీ కార్యదర్శి వీరేష్ అన్నారు. ఈ మేరకు బుధవారం మండలకేంద్రమైన కౌతాళంలో వామపక్షాల ఆధ్వర్యంలో ప్రచారభేరీ సీపీఎం పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమై మెయిన్ బజార్ మీదుగా స్టేట్‌బ్యాంకు, అంబేడ్కర్ సర్కిల్ వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కేంద్ర ప్రభుత్వం ప్రయివేట్‌పరం చేస్తుందన్నారు. దీంతో చాలామంది ఉపాధి కోల్పోతున్నారన్నారు. బీజేపీ ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలను విపరీతం పెంచడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విమానాలు, రైల్వేలు, బీఎస్‌ఎన్ఎల్, ఎల్ఐసీ తదితర ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ అదానీ, అంబానీలకు బీజేపీ ప్రభుత్వం ఊడిగం చేస్తుందన్నారు. దేశంలో వ్యవసాయరంగ్గాన దివాలా తీయడానికి మూడు చట్టాలు తీసుకురావడంతో రైతులు పెద్ద ఎత్తున పోరాటం చేసి చట్టాలను ఉపసంహరించుకునేలా చేశారన్నారు. మండలంలో తుంగభద్ర నది నుంచి వరదకాలువ నిర్మించి మండలాన్ని సస్యశ్యామలం చేయాలని, వలసలు నివారించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రచారభేరీలో సీపీఎం మండల నాయకులు రామలింగ, వెంకటేశులు, నారాయణ, రామదాసు, వలీ, సీపీఐ మండల కార్యదర్శి ఈరన్న, అంజిని పాల్గొన్నరు.

## డాక్టర్ వైఎస్సార్ రైతు భరోసా పథకం దరఖాస్తుకు గడువు పెంపు

గడివేముల, ఏప్రిల్19, ప్రభాతవార్త ; రైతుల సోదరులందరూ డాక్టర్ వైఎస్సార్ రైతు భరోసాకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 7500 రైతుల ఖాతాల్లో మే 15వ తేదీన జమ చేస్తుందని మండల వ్యవసాయ అధికారి హేమసుందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు కొత్తగా పాసు పుస్తకాలు చేయించుకున్నారో వారందరూ తమ ఆర్‌బీకే సిబ్బందిని సంప్రదించి ఆధార్‌కార్డు, వన్‌బీ, పాసు పుస్తకం జిరాక్స్, ఫోన్ నంబర్‌తో సహా వెళ్లి కొత్తగా అర్హత పొందడానికి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చెప్పారు. ఈనెల 30వ తేదీ వరకు గడువు ఉందని చెప్పారు.

## పుచ్చకాలమాడలో మా భవిష్యత్తు నువ్వే జగనన్న కార్యక్రమం

పత్తికొండ,ఏప్రిల్19,ప్రభాతవార్త: పత్తికొండ మండలం పుచ్చకాలమాడ గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ మా భవిష్యత్తు నువ్వే జగనన్న కార్యక్రమాన్ని వైసీపీ సచివాలయ కన్వీనర్ గోరెల్ల మోహన్‌కుమార్,సి.కృష్ణల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి ఇంటింటికి మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లను అతికించారు.పుచ్చకాలమాడ గ్రామంలో గ్రామ వలంటీర్లు,సచివాలయ కన్వీనర్లు,గృహసారథులు కలిసి మా నమ్మకం నువ్వే జగనన్న మా భవిష్యత్తు నువ్వే జగనన్న అని వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం మతాలకు,కులాలకు,రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి లబ్దిదారుడికి వలంటీర్ల ద్వారా పూర్తిస్థాయిలో ప్రజలకు అందే విధంగా చూస్తున్నమన్నారు.సేవాగుణంతో మా ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉంటుందని వారు తెలిపారు.ఈ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మద్దిలేటమ్మ,వలంటీర్లు, గృహసారథులు,సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన ఉగ్రసేనారెడ్డి

అవుకు,ఏప్రిల్19,ప్రభాతవార్త: అవుకు మండలం రామాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం టీడీపీ యువనాయకులు ఉగ్రసేనా రెడ్డి క్రీడా దుస్తులను పంపిణీ చేశారు.ఉగ్రసేనారెడ్డి దాదాపు రూ.11వేలు విలువచేసే 20 క్రీడా దుస్తులను విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా టీడీపీ యువనాయకులు ఉగ్రసేనా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమని తెలిపారు.క్రీడలు విద్యార్థులకు మానసిక ఉత్సాహంతోపాటు శారీరక ఉత్సాహాన్ని కూడా అందిస్తాయని ఆయన తెలియజేశారు.అదే విధంగా విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ఉన్నతంగా రాణించాలని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి, అశోక్‌రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.భాస్కర్‌రెడ్డి,డి.అరుణ,ఎస్.చౌడయ్య,పి.శ్రీనివాసులు,పీడీ కె.శేఖర్,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## 300 కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ



బేతంచెర్ల,ఏప్రిల్19,ప్రభాతవార్త: ముస్లింల పర్వదినమైన రంజాన్‌ను నిరుపేద ముస్లింలు సైతం ఆనందంగా నిర్వహించుకునేందుకు ది బేతంచెర్ల ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం 300 కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేసినట్లు ప్రతినిధులు మహబూబ్ వలి,ఉసేన్,షేక్షావలిలు తెలిపారు.పండుగ రోజుకు అవసరమైన నిత్యవసర సామాగ్రిని సేకరించి పట్టణంలోని వివిధ కాలనీల్లో ఉన్న నిరుపేద ముస్లింలకు పంపిణీ చేయడం జరుగుతుందని వారు తెలిపారు.

## అనాధ మహిళ శవానికి ఆ నలుగురు అంత్యక్రియలు



బేతంచెర్ల,ఏప్రిల్19,ప్రభాతవార్త: పట్టణం నుండి డోన్ వెళ్లు రహదారిలో గల పాలిష్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న షేక్ ఇమామ్‌బీ(56)అనే అనాధ మహిళ భౌతికకాయానికి ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వన్నూరు బాషా,సభ్యుల బృందం బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు.పనిచేస్తూ జీవనం సాగిస్తున్న ఇమామ్‌బీ అకస్మాత్తుగా కల్లు తిరిగి కిందపడిపోయింది.దీంతో చికిత్స నిమిత్తం స్థానిక శేషారెడ్డి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.మృతురాలికి బంధువులు ఎవరులేరని వైద్యులు చెప్పడంతో ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు ఆమె భౌతికకాయానికి ముస్లిం స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సద్దాం,మహేష్,యుసూఫ్, నాగరాజు,అక్బర్,నాగేశ్వరరెడ్డి,ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలి-స్పెషల్ ఆఫీసర్

వెల్దుర్తి,ఏప్రిల్19,ప్రభాతవార్త : ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని స్పెషల్ ఆఫీసర్,ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్రీనివాసకుమార్ అన్నారు.వెల్దుర్తి సచివాలయం-1లో ఆయన బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.రికార్డులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహించరాదని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎంపిడిఓ శ్రీనివాసరావు,ఇఓఆర్డీ నరసింహులు,ఆర్‌డబ్ల్యు యఎస్ ఏఇ మునెయ్య తదితరులు,సచివాలయం,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హస్తకళల కళాకారులను ప్రోత్సహించండి

నంద్యాల టెక్కె, ఏప్రిల్ 19, ప్రభాతవార్త: లేపాక్షి ఎంపోరియం ద్వారా వస్తువులను కొనుగోలుచేసి హస్తకళల కళాకారులను ప్రోత్సహించాలని కోరుతూ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిని కలిసి హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర మన్ విజ్ఞప్తి చేశారు. బుదవారం ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తిరుపతి హస్తకళాకారులు తయారుచేసిన గౌతమబుద్దుడు ప్రతిమను ఛైర్మన్ బడిగించల విజయలక్ష్మీ, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బడిగించల చంద్రమౌళి అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల పర్యటనలో భాగంగా తాము ఎంపీని కలిశామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో వైకాపా నాయకులు, కర్నూలు లేపాక్షి ఎంపోరియం మేనేజర్ తిమ్మయ్య, సిబ్బంది కిశోర్, ఇల్లూరి భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాల్లో పంట వివరాలు నమోదు చేయించుకోవాలి

నంద్యాల టెక్కె, ఏప్రిల్ 19, ప్రభాతవార్త: రైతులు తమ సమీప రైతు భరోసా కేంద్రాల్లో పంట వివరాలను నమోదు చేయించుకోవాలని మార్ క్ఫెడ్ డిఎం నాగరాజు తెలిపారు. రబీసీజన్‌కు గాను నంద్యాల జిల్లాలో 21 మండలాల్లోని 693.60 ఎకరాల్లో పసుపు పంటను అలాగే 21 మండలాల్లోని 47761.66 ఎకరాల్లో మొక్కజొన్న పంటను ఈక్రాప్ కింద రైతులు నమోదు చేయించుకున్నట్లు డిఎం తెలిపారు. ప్రభుత్వం మొక్కజొన్న పంటకు క్వింటాల్ రూ.1962లకు, పసుపు పంటకు క్వింటాల్‌కు రూ.6,850లు మద్దతు ధర ప్రకటించిందని ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే కొనుగోలు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. కావునా రైతులందరు ఈనెల 21 నుంచి తమ సమీప రైతు భరోసా కేంద్రాల్లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని డిఎం నాగరాజు తెలిపారు.

## మరోసారి జగనన్నను ఆశీర్వదించండి

తుగ్గలి,ఏప్రిల్ 19,ప్రభాతవార్త : రాష్ట్రంలోని పేద ప్రజలకు సంక్షేమ పాలన అందించడం కోసం మరోసారి సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించాలని ఆ పార్టీ వైసిపి నాయకులు గుంత రఘు,వ్యవసాయ సలహా కమిటీ ఛైర్మన్ సోమశేఖర్‌రెడ్డిలు కోరారు. బుధవారం మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో వారు జగనన్నే మా భవిష్యత్తు..మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడప గడపకు జగనన్న చేస్తున్న సంక్షేమం వల్ల జనం వాళ్ల గుండెల్లో జగన్‌ని పెట్టుకుని కొలిచేలా పాలన కొనసాగిస్తున్నారన్నారు. అలాంటి పాలనను చూసి రాష్ట్ర ప్రజలంతా ఒకే నినాదం మా నమ్మకం నువ్వే జగన్ అని అంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

పత్తికొండ,ఏప్రిల్ 19,ప్రభాతవార్త : విద్యుత్ షాక్‌తో నాగన్న(58)అనే వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. వివరాల మేరకు ఇలావున్నాయి. నాగన్న అనే వ్యక్తి పొలంలో నీరు తాగేందుకు వెళ్లగా అక్కడ విద్యుత్ వైర్లు అర్త్ ఉండడంతో విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. స్థానికులు గమనించేలోపు మృతిచెందడం జరిగింది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని అక్కడి రైతులు ఆరోపించారు. విద్యుత్ ఏఈ,లైన్ ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షణ లోపం వలనే విద్యుత్ అర్త్ అవడం జరుగుతుందని ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

## 25 యేళ్ల కల నెరవేరింది

### - డీయస్సీ-1998 ఉపాధ్యాయులు విధుల్లో చేరిక



ఆదోనిలీగల్, ఏప్రిల్19, ప్రభాత వార్త ; ఎట్టకేలకు డీయస్సీ-1998 ఉపాధ్యాయుల కల నెరవేరింది. ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి నియామక పత్రాలను అందజేశారు. దీంతో వారు ఈనెల 13వ తేదీన విధుల్లో చేరారు. వివరాల్లోకి వెళితే.... గత 25 యేళ్లుగా ఉద్యోగాలకు నోచుకోక, ఎన్నో వ్యయ ప్రయాసాలు కోర్చి కోర్టుల చుట్టూ తిరిగినా డీయస్సీ-1998 క్వాలిఫైడ్ అభ్యర్థులు చివరికి ఈనెల 12వ తేదీన ఉపాధ్యాయులుగా జాయినింగ్ ఆర్డర్లు అందుకొని 13న పాఠశాలలో విధుల్లో చేరారు. ఈ సందర్భంగా బుడ్డేకల్ ప్రభుత్వ పాఠశాలలో డీయస్సీ-1998 ఉపాధ్యాయుడు ఆదిశేషురాయలు విలేకరులతో మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఉద్యోగాల కోసం ప్రభుత్వాలు, ముఖ్యమంత్రుల చుట్టూ తిరిగామన్నారు. సుప్రీంకోర్టు మాకు అనుకూలంగా తీర్పునిస్తూ తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని ఇచ్చిన జడ్జిమెంట్‌తో పాటుగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీకి అనుగుణంగా తమను ఉపాధ్యాయులుగా నియమించడం జరిగిందన్నారు. ఇందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 4072 మంది, జిల్లావ్యాప్తంగా 209 మంది, ఆదోని పట్టణంలో 13 మంది ఉపాధ్యాయులు విధుల్లో చేరారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగాలు రాని సర్టిఎఫకే వెరిఫికేషన్ చేయించుకున్న క్లాలిఫైడ్‌లు సుమారు 2500 మంది వరకు ఉన్నారని, వారందరికీ కూడా ఉద్యోగాలు కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారన్నారు. వారికి కూడా త్వరలోనే ఉద్యోగాలు ఇవ్వాలని సీఎంను పత్రికాముఖంగా కోరడం జరిగిందన్నారు.

## వైఎస్ విజయమ్మ జన్మదినం సందర్బంగా రంజాన్ తోఫా పంపిణీ

పత్తికొండ,ఏప్రిల్ 19,ప్రభాతవార్త : వైఎస్ విజయమ్మ జన్మదిన సందర్భంగా బుధవారం పోచిమిరెడ్డి సేవాదల్ నందు సభ్యులైన 700ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను సేవాదల్ సభ్యులతో కలిసి పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి అందచేశారు. స్థానిక పార్టీ కార్యాయలంలో వైఎస్ విజయమ్మ జన్మదినం సందర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత ఈఏపిసిఈటి కోచింగ్ కార్యక్రమాన్ని నేటి నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆధార్,ఈఏపిసిఈటి అప్లై చేసిన హాల్ టికెట్ జిరాక్స్ తెచ్చి సేవాదళ్ ఆఫీస్ నందు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు అనిత,సరోజ,వార్డుమెంబర్లు సావిత్రి,లైట్ నాగరాజు,శివ,మాజీ ఉప సర్పంచ్ కోటేశ్వరరావు,గోవిందరాజు,బసన్న,చక్రాల కాంతరెడ్డి,చక్రాల పులికొండ,రామానాయుడు, సేవాదల్ సభ్యులు పాల్గొన్నారు.

## వైసిపిలో అసంతృప్తి రాగాలు

మద్దికెర,ఏప్రిల్ 19,ప్రభాతవార్త :మండల కేంద్రమైన మద్దికెరలో ప్రధానంగా వైసిపి,టిడిపి పోటాపోటీగా ప్రతి ఎన్నికలకు ముందుండి విజయానికి ఓటమికి ముందు ఉండి పేరు ప్రఖ్యాతులు సంపాదించే ప్రధానమైన పార్టీలు. అయితే గత కొన్ని రోజుల నుండి వైసిపిలో అసంతృప్తి రాగాలు ప్రతి నాయకుడు ప్రజలకు తెలిసేలా చేసుకుని పార్టీ యొక్క విలువలను దిగజారుస్తుంది. అందరికి తెలిసి వచ్చేలా ఒక వర్గం వారు అన్ని అనుభవిస్తున్నా మరోవర్గం వారిని ఉపవాసం పెడుతూ పార్టీలో పదవులు ఇవ్వకుండ దూరం చేసుకుంటున్నారని ప్రధానంగా గ్రామంలోని ప్రజలు చర్చించుకుంటున్నారు. మొదటి నుండి పార్టీ కోసం కృషించి పనిచేసిన కార్యకర్తలకు చిన్నచిన్న పదవులు ఇచ్చి తొలగించుకుంటూ కాలయాపన చేస్తున్నారనేదే వైసిపిలో ప్రధాన చర్చ. సహకార సంఘం అధ్యక్షుడు పదవి మొదటి నుంచి పని చేసిన పార్టీ కార్యకర్తలకు ఇవ్వకుండ మధ్యలో పార్టీలోకి వచ్చిన వారికి ఇచ్చారని వైసిపి పార్టీలోని కార్యకర్తలు గ్రామంలోని ప్రజలు ప్రధానంగా చర్చించుకుంటున్నారు. రాష్ట్రంలో కష్టపడిన వారికే పదవులని జగన్‌మోహన్‌రెడ్డి,నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవిలు పదవులు ఇచ్చుకుంటూపోతూ ఉన్నప్పటికీ గ్రామంలోనే కష్టపడిన వారికి పదవులు ఇవ్వకుండ ఒక వర్గానికి చెందిన ప్రధాన నాయకుడు అడ్డుకుంటున్నాడనేదే ప్రధానమైన అంశం. ఏదిఏమైనప్పటికీ వైసిపిబలం పుంచుకుంటుందా..తగ్గించుకుంటుందా..అనేదే గ్రామంలోని కార్యకర్తలు,ప్రజలు చర్చించుకుంటున్నారు. ఉపసర్పంచ్ పదవి, మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల కాంట్రాక్టర్ విషయంలో,సభలు సమావేశాలు విషయంలో ఒక వర్గానికి చెందిన వారికే ప్రాముఖ్యత ఇవ్వడం జరుగుతుందని వీరి యొక్క వాదన.

## సమగ్రశిక్ష ఎస్‌పిడిని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

హొళగుంద,ఏప్రిల్ 19,ప్రభాతవార్త : సమగ్రశిక్ష రాష్ట్ర పథక సంచాలకులు బి శ్రీనివాసరావు ఐఏఎస్‌ను బుధవారం ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటేష్ మాదిగ విజయవాడలోని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందచేశారు. విజయవాడలోని పటమటలో గల సమగ్రశిశు పథక రాష్ట్ర సంచాలకుల వారి కార్యాలయంలో దళితులైన భాదితులు బి కృష్ణారావు,హరిజన లక్ష్మిలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించి సహాయం చేసి న్యాయం అందించాలని కోరారు. భాదితుడు బి కృష్ణారావు గతంలో ఆలూరు పట్టణంలో ప్రభుత్వ బాలుర పాఠశాల-1లో ఆర్ట్ టీచర్‌గా పనిచేసేవాడని ఎటువంటి రిమార్కులు లేని దళితుడైన బి కృష్ణారావును అకారణంగా విధుల నుంచి తొలగించారని అతనిని విధుల నుంచి తొలగించినప్పటి నుంచి ఆ పాఠశాలలో ఆర్ట్ టీచర్ పోస్ట్ ఖాళీగానే ఉందని విన్నవించారు. విధుల నుంచి తొలగించడంతో వేరే ఉపాధి అవకాశం లేక కుటుంబంతో కూలీ పనులకు పోతున్నాడని ఎవరితో భర్తీ చేయక ఖాళీగా ఉన్నటువంటి పోస్టులో అక్కడ గతంలో పనిచేసిన కృష్ణారావును నియమించి న్యాయం చేయాలన్నారు. అలాగే దళిత మహిళ హరిజన లక్ష్మి హొళగుంద కస్తూరిబా గాంధీ పాఠశాలలో దినసరి వేతనంపై ఆయాగా పనిచేస్తోందని అయితే ఐఎంఎంఎస్ యాప్‌లో సమస్య ఉందని ఆమె పేరు రిజిస్టర్ కావడం లేదని ఆ దినసరి కూలీకి వేతనం చెల్లించడం లేదని తెలిపారు. ప్రతిరోజు అక్కడ ఉంటున్న విద్యార్థులకు శుభ్రతను కల్పిస్తూ పనిచేస్తున్న దళిత మహిళకు వేతనం చెల్లించాలని,ఐఎంఎంఎస్ యాప్‌లో రిజిస్టర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటేష్ మాదిగ తెలిపారు.

# ప్రభుత్వ ఇఫ్తార్ విందు

● మహమ్మద్ ప్రవక్త సందేశాలు స్ఫూర్తిదాయకం : జిల్లా కలెక్టర్ డా.సృజన ● ముందస్తు (ఈద్ ముబారక్) రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెల్పిన ప్రముఖులు





**కర్నూలు, ఏప్రిల్, 19 :** మహమ్మద్ ప్రవక్త సందేశాలు సమాజానికి స్ఫూర్తిదాయకం అని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన తెలిపారు. బుధవారం కర్నూలు నగరంలోని రాయల్ ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర ప్రభుత్వం మరియు మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, కర్నూలు శాసనసభ్యులు హఫీజ్ ఖాన్, పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, నగర మేయర్ బివై.రామయ్య, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, మైనారిటీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్, తదితరులు పాల్గొన్నారు. ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.జి.సృజన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరఫున కర్నూలు జిల్లా ప్రజలకు ఇఫ్తార్ విందు ఇవ్వడం భాగ్యంగా భావిస్తున్నానన్నారు. అదే విధంగా తొలి మహిళ జిల్లా కలెక్టర్ గా ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ రంజాన్ మాసాన్ని మనం ఎంత పవిత్రంగా జరుపుకుంటామో అందరికీ తెలిసిన విషయం అని శాంతి, సౌభాతృత్వం గురించి మహమ్మద్ ప్రవక్త మనకు అందరికీ చెప్పిన సందేశాన్ని గుర్తుచేసుకుంటూ వారి స్ఫూర్తితో మనం అందరం కూడా ఒక సమసమాజ నిర్మాణానికి మహమ్మద్ ప్రవక్త ఇచ్చిన సందేశాన్ని అందరికీ తెలియజేసుకుంటూ వారిని గౌరవించుకుంటూ అల్లాహ్ కు ప్రార్థన చేసుకోవడానికి అవకాశం ఇచ్చిన మీ అందరికీ కూడా జిల్లా యంత్రాంగం తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఇది నా వృత్తి పరంగానే కాక వ్యక్తిగతంగా కూడా గౌరవంగా ఉంటుందని తెలియజేస్తూ అందరికీ ముందస్తు (ఈద్ ముభారక్) రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముస్లిం మత పెద్దలు ప్రార్థనలు ముగిసిన తరువాత ముస్లిం మత పెద్దలు, జిల్లా ఉన్నతాధికారులు, నాయకులు కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.కార్యక్రమంలో డిఎస్పీ మహేష్, కర్నూలు ఆర్డిఓ హరిప్రసాద్, కర్నూలు తాసిల్దార్ విజయశ్రీ, ముస్లిం మత పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైకాపాలో చేరిక



**పత్తికొండ,ఏప్రిల్ 19,ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైసిపి పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. బుధవారం పట్టణానికి చెందిన చాకలి వీధి ప్రజలు స్వచ్ఛందంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పార్టీ కండువాలు కప్పి 30కుటుంబాలను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సిఎం జగన్‌తోనే సాధ్యమన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి తమ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత వైసిపి ప్రభుత్వానిదేనన్నారు. పార్టీలో చేరిన వారు కష్టపడి పని చేస్తే పార్టీ వారికి అండగా ఉండి వారిని గుర్తిస్తుందన్నారు. పార్టీలో చేరిన చాకలి వీరేష్,చాకలి ఎల్లప్ప,రాజేష్,విజయ్,రంగమ్మ,నరసమ్మ,పార్వతి,నరసింహ,సూరి,రవి,అంజి, ఎల్లప్ప,ఉదయ్,పవన్,వినయ్,రాము తదితరులు మాట్లాడుతూ సిఎం జగన్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అలాగే అభివృద్ధిని చూసి పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నారాయణదాస్,మండల కన్వీనర్ కారం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లకు న్యాయం చేస్తా

**- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**



**ఆదోని రూరల్,ఏప్రిల్ 19,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఫీల్డ్ అసిస్టెంట్లుగా కొనసాగుతున్న వారిని వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నిబంధనలకు విరుద్ధంగా తొలగించిందని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్లకు న్యాయం చేస్తానని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని ఆస్పరి మండలంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర కొనసాగింది. పాదయాత్రలో ఆదోని మండలానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లు బెళగల్ మహదేవ,భగవాన్‌సింగ్ తదితరులు నారా లోకేష్‌కు వారి విషయాన్ని విన్నవించుకున్నారు. టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని మన పార్టీ కార్యకర్తలకు కష్టపడిన ప్రతిఒక్కరికి తప్పకుండ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

## కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపడతాం

**- వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి**



**బనగానపల్లె, ఏప్రిల్19,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని క్రిష్ణగిరి గ్రామ సమీపంలో గల చిన్నరాజుపాలెం వెళ్లే దారిలోని పురాతన ఆర్అండ్‌బీ బ్రిడ్జి స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సోదరుడు,అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి బుధవారం తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్అండ్‌బీ శాఖ కర్నూలు జిల్లా ఎస్ఈ ఆర్.నాగరాజు,డీఈ సి.వి.సునీల్‌రెడ్డి,ఏఈ ఉసేన్‌లతో కలిసి కాటసాని తిరుపాల్‌రెడ్డి శిథిలావస్థకు చేరుకున్న పురాతన బ్రిడ్జిని పరిశీలించారు.అనంతరం కాటసాని తిరుపాల్‌రెడ్డి మాట్లాడుతూ నవాబుల కాలంలో నిర్మించిన పురాతన బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారిందన్నారు.ఇందులో భాగంగానే పాతబ్రిడ్జి స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మించే చర్యల్లో భాగంగా ఆర్అండ్‌బీ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు.అదే విధంగా బ్రిడ్జి వద్ద మలుపు ఉండడంతో ఈ ప్రదేశంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని మలుపు లేకుండా వీలైనంత పొడవుగా బ్రిడ్జిని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మద్యం తరలిస్తున్న వ్యక్తులు అరెస్టు



**పగిడ్యాల, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రాంతం నుండి కృష్ణానది పై ఫైబర్‌బోట్ ద్వారా అక్రమంగా మద్యం తరలిస్తుండగా నందికొట్కూరు రూరల్ సిఐ జి.సుధాకర్ సమాచారం మేరకుముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున సిబ్బందితో కలసి187 పాతఅడ్మిరల్ 180ఎంఐబాటిళ్లను 15 ఎంపిరియల్‌బ్లూ 180 ఎంఐ బాటిళ్లను లిక్కరు బాటిళ్లను తరలిస్తున్నవాడిటి మోటర్ సైకిల్‌ను స్వాదీనం చేసుకుని అరెస్టుచేసినట్లు ఎస్ఐ నాగార్జున బుధవారం తెలిపారు. కుమ్మరి కురుమన్న,లకుమ్మరి శ్రీనివాసులు, రంగం రాఘవేంద్రను మద్యం బాటిళ్లను వాహనాలను స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ నాగార్జున తెలిపారు. మద్యం తరలిస్తున్న వ్యక్తులనుఅరెస్టు చేసివారినుంచి మద్యం స్వాధీనం చేసుకొన్నందుకు నందికొటూర్కు రూరల్ సిఐ సుధాకరెడ్డి సిబ్బందిని అభినందించారు.

## సిబెళగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీచేసిన డీఎంఅండ్‌హెచ్‌వో



**సిబెళగల్,ఏప్రిల్19,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిబెళగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కర్నూలు డీఎంఅండ్‌హెచ్‌వో రామగిడ్డయ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీలో సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో వారి పనితీరు పై డీఎంఅండ్‌హెచ్‌వో ఆగ్రహం వ్యక్తం చేశారు.సిబ్బంది సమయపాలన పాటించి ఆసుపత్రికి వచ్చే రోగులకు తగిన చికిత్స అందించి వారితో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు.అలాగే ఆసుపత్రి ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచుకోవాలని రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని ఆయన తెలిపారు.రాత్రి సమయాలలో కూడా డెలివరీ కోసం గర్భిణీ స్త్రీలకు అందుబాటులో ఉండి చికిత్స అందించాలని తెలిపారు.ఎవరైనా విధుల పట్ల అలసత్వం,నిర్లక్ష్యం వహిస్తే అటువంటి వారి పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఏఎన్ఎంలు విధులకు సక్రమంగా హాజరుకావాలని లేనియెడల వారిని విధుల నుంచి తొలగిస్తామని ఆయన పేర్కొన్నారు.అలాగే డాక్టర్ సునీత విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఫిర్యాదులు అందుతున్నాయని అలాగే రోగుల పట్ల మర్యాదపూరకంగా నడుచుకోవాలని డీఎంఅండ్‌హెచ్‌వో ఆమెకు సూచించారు. డాక్టర్ సునీత,ఆయుర్వేద వైద్యుడు ప్రసాదరెడ్డి,ల్యాబ్ టెక్నిషియన్ కె.పద్మావతి,ఏఎన్ఎం జ్యోతి తదితరులు ఉన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**; ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య**



**గడివేముల, ఏప్రిల్19, ప్రభాతవార్త ;** ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని గడివేముల ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య సూచించారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజలు ఇంట్లోని విలువైన వస్తువులను జాగ్రత్తలు ఉంచుకోవాలని సూచించారు. ప్రతిఒక్కరూ వారి వద్ద ఉన్న విలువైన వస్తువులు, నగదు, బంగారాన్ని అవసరమైనంతవరకు మాత్రమే ఇంట్లో పెట్టుకోవాలన్నారు. అవసరం లేని వారిని బ్యాంకు లాకర్‌లో భద్రపరుచుకోవాలన్నారు. బీరువాకు తాళం వేసిన తర్వాత తాళం చెవులు బీరువా పైన కానీ , బీరువాలోని బట్టల కింద కానీ, లేదా పక్కన గోడకు తగిలించడం కానీ చేయరాదన్నారు. బయటకు వెళ్లేటప్పుడు గానీ లేదా ఇతర ఊర్లకు వెళ్లేటప్పుడు గానీ, ఇంట్లో, బయట లైట్ వేసి ఉంచాలన్నారు. ఇంటి ముందు తలుపులకు సెంటర్ లాక్ వేయాలన్నారు. ఇళ్లకు నాసిరకం తాళాలను ఉపయోగించవద్దన్నారు. ఏదైనా ఇతర ఊర్లకు వెళ్లినట్లయితే పక్క ఇంటి వారికి, మీ ఇంటి దగ్గరలోని వారికి ముఖ్యమైన బంధువులకు, అప్పుడప్పుడు ఫోన్ చేసి మీ ఇంటిని గమనిస్తూ ఉండాలని చెబుతూ ఉండాలన్నారు. ఊరికి వెళ్లినప్పుడు ఎవరో ఒకరిని మీ ఇంటి వద్ద ఉంచి వెళ్లాలన్నారు. మీ ఇంటికి తాళం వేసి ఆరుబయట లేదా మిద్దెలమీద పడుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. నిద్రలో మెళుకువ వచ్చినప్పుడు లేదా అప్పుడప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. గతంలో ఎప్పుడూ కూడా మా ఇంటిలో దొంగతనం జరగలేదని, లేదా మా కాలనీలో అటువంటివి జరగలేదని, కాబట్టి ఇక్కడ ఎప్పుడు దొంగతనాలు జరగవు అనే భావన పెట్టుకోవద్దన్నారు. ఎవరైనా గ్రామాల్లో, కాలనీల్లో అనుమానస్పదంగా తిరిగితే వారిని ప్రశ్నించి, వారి వివరాలు అడగాలన్నారు. స్పందించని పక్షంలో వెంటనే గడివేముల ఎస్ఐ 9121101097 నంబర్‌కు సమాచారం అందించాలన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన ఎమ్మెల్యే శ్రీదేవి



**పత్తికొండ,ఏప్రిల్19,ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ మాసంను పురస్కరించుకుని ఉపవాస దీక్షలు చేస్తున్న పట్టణంలోని ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే శ్రీదేవి బుధవారం షాదిఖానాలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ రంజాన్ మాసంలో భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు షాదిఖానాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి ముస్లిం పెద్దలకు ఇఫ్తార్ విందు ఇచ్చి ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ముస్లిం పెద్దలతో ఆమె కూడా విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ జి.ఎం.డి.హుస్సేన్,టి.ఎం.డి. హుస్సేన్,మైనార్టీ నాయకుడు గోకారి,షాదిఖానా కమిటీ చైర్మన్ టైలర్ అనిఫ్,గుండు మహమ్మద్,సప్లయ్ సామాను మస్తాన్,పీరా,ఎంపిపి నారాయణదాస్,హోసూరు ఎంపిటిసి–2 నెట్టేకల్,సహకార సొసైటీ డైరెక్టర్ పల్లె ప్రతాప్‌రెడ్డి,హోటల్ రామచంద్ర,శ్రీరంగడు,కారం నాగరాజు,కోలంట్ల నాగరాజు,మాజీ సర్పంచ్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు ఇచ్చిన ఎమ్మెల్యే సుధాకర్



**కోడుమూరు,ఏప్రిల్ 19, ప్రభాతవార్త ః** రంజాన్ మాసం సందర్భంగా పట్టణంలోని ముస్లింలకు బుధవారం కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ ఇఫ్తార్ విందు ఇచ్చారు. స్థానిక పెద్ద మసీద్‌లో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు పట్టణంలోని ముస్లిం సోదరులు భారీగా వచ్చారు. ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లింలకు ప్రతి ఏటా ముస్లింకు ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు చేస్తున్నారు. ఈ ఏడాది కూడా ఆయన ముస్లింకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ముందుగా ఎమ్మెల్యే ముస్లిం చేస్తున్న ప్రార్థనా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లింలతో కలిసి ఆయన భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షాకీర్,అద్దుగుల రాజశేఖర్,లాయర్ ప్రభాకర్,అద్దుగుల ప్రతాప్‌రెడ్డి, చాంద్,ఖలీల్ షబ్బీర్,కాజా సమీర్,అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## గాఢనిద్రలో అగ్నిప్రమాదం

**- కాలిబూడిదైన పశుగ్రాసం -రూ.80 వేలకు పైగా నష్టం**

**-సంఘటన స్థలాన్ని సందర్శించిన సర్పంచ్ ఉశేన్‌బి గుర్రప్ప**



**శిరివెళ్ల, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో అర్ధరాత్రి చోటుచేసుకున్న సంఘటన అగ్నిప్రమాదం గ్రామ ప్రజలకు భయాందోళన కలిగించింది. గ్రామస్థులు గాఢనిద్రలో ఉండగా ఒక్కసారిగా అగ్నికేలలు ఎగసి పడడంతో ఉలికిపాటుకు గురయ్యారు. భారీగా ఎగసిపడుతున్న మంటలను చూసి భయాందోళనలు చెంది కాలనీలో ఉన్నటువంటి పూరిగుడిసెలు, పశుగ్రాస కొట్టాలు, గడ్డివాముల వద్ద రైతులు అప్రమత్తమై నీటిని సిద్ధం చేసుకున్నారు. కోటపాడు గ్రామానికి చెందిన మాజీ డీలర్ వెంకటసుబ్బయ్య 6 ఎకరాల వరిగడ్డిని పొలం నుంచి ఇంటివద్దకు తోలుకొని గడ్డివామి ఏర్పాటు చేసుకొని ఉండగా అగ్నిప్రమాదంలో కాలిబూడిదకావడం రైతుకు తీరని నష్టం వాటిల్లిందని సర్పంచ్ ఉశేన్‌బి గుర్రప్ప గ్రామ వైసీపీ నాయకులు వంకదార సుబ్బసత్యనారాయణ పేర్కొన్నారు. జరిగిన నష్టాన్ని రైతుల కష్టాలను ప్రత్యక్షంగా చూసిన ఉశేన్‌బి గుర్రప్ప అధికారులకు సమాచారం అందించి బాధిత రైతును అదుకోవాలిని సూచించారు.

## యువగళం పాదయాత్ర ఏర్పాట్లను పరిశీలించిన తిక్కారెడ్డి,సోమిశెట్టి



**మంత్రాలయం,ఏప్రిల్ 19,ప్రభాతవార్త:** ఈ నెల 25వ తారీఖున టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,మాజీమంత్రి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర మంత్రాలయం మండలంలోకి ప్రవేశిస్తున్నట్లు టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి బుధవారం విలేకరులకు తెలిపారు.లోకేష్ పాదయాత్ర సందర్భంగా ఎక్కడెక్కడ విశ్రాంతి,విడిది,భోజన సదుపాయం కల్పించడానికి టిడిపి జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లతో కలిసి స్థలాలను పరిశీలించారు.ఇందులో ముఖ్యంగా రచ్చుమర్రి క్రాస్‌రోడ్,మాధవరం హైస్కూల్ ప్రాంతం,మంత్రాలయం హెలిప్యాడ్ మైదానం,కల్లుదేవకుంట గ్రామం బయట స్థలాలను పరిశీలించారు.లోకేష్ పాదయాత్ర కోసిగి మండలం దొడ్డి బెళగల్ మీదుగా మంత్రాలయం మండలం రచ్చుమర్రి,మాధవరం,చెట్నహళ్ళి,మంత్రాలయం,కల్లుదేవకుంట గ్రామాల మీదుగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలోకి వెళుతున్నట్లు పేర్కొన్నారు.ఈ పాదయాత్రను విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త,పార్టీ అభిమానులు,తిక్కారెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని తిక్కారెడ్డి కోరారు.వీరివెంట టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి,మాధవరం అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్లడ్ క్యాన్సర్‌కు భయం వద్దు

**-అత్యుత్తమ చికిత్సతో యశోద హాస్పటల్ భరోసా**



**కల్లూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** బ్లడ్ క్యాన్సర్‌తో అధిక సంఖ్యలో సరైన సమయంలో చికిత్స అందుబాటులో లేక ప్రాణాలు సైతం కోల్పోయే పరిస్థితుల్లో హైదరబాదాద్ సోమాజిగూడ, యశోద హాస్పటల్ అత్యుత్తమ చికిత్సను అందుబాటులోకి తీసుకువచ్చి ఎంతో మంది ప్రాణాలు కాపాడుతూ భరోసా కల్పిస్తున్నట్లు కన్సల్టెంట్ హెమటాజిస్ట్, హెమటో–అంకాలజిస్ట్, బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్‌ఫిజిషియన్ డా.గణేష్ జేషే త్వార్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని బళ్లారి చౌరస్తా, సూరజ్ గ్రాండ్ రెస్టారెంట్‌లో సోమాజిగూడ యశోద హాస్పటల్ అధ్వర్యంలో బ్లడ్ క్యాన్సర్ సర్వైవర్స్ సమ్మిట్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి సమ్మిట్‌కన్సల్టెంట్ హెమటాలజిస్ట్, హెమటో–అంకాలజిస్ట్, బోన్ మ్యారోట్రాన్స్ ప్లాంట్ ఫిజిషియన్ డా.గణేష్ జేషేత్వార్ హాజరై వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. బ్లడ్ క్యాన్సర్‌పై విజయవంతంమైన చికిత్స తరువాత బ్లడ్ క్యాన్సర్ పూర్తిగా నయం కావడమే కాదు క్యాన్సర్ పేషెంట్లు అందరిలా పూర్తిగా సాధారణ జీవితాన్ని ఎలా గడపవచ్చు అనే నిజాలను అందరికి తెలియజేయాలని సూచించారు. బ్లడ్ క్యాన్సర్‌నే సాధారణ హెమటోలాజిక్ క్యాన్సర్ అని కూడ పిలుస్తారు. క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించినట్లయితే పూర్తిగా నయం చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. యశోద ఆసుపత్రి గత 8 సంవత్సరాల్లో 300 కంటే ఎక్కువ విజయవంతమైన బిఎంటి (బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్) సర్జరీలను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. భారతదేశంలోనే అతిపెద్ద వైద్యసదుపాయాలలో ఒకటి గా భావిస్తున్న తెలంగాణలోని హైదరాబాద్‌లో సరైన ఖర్చులతో యశోద హాస్పిటల్స్ ప్రపంచస్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుందన్నారు.

## చెంచులు తయారు చేసిన వస్తువులను పరిశీలించిన చైర్‌పర్సన్

**వెలుగోడు,ఏప్రిల్ 19,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని చెంచుకాలనిలో కొండ చెంచులు తయారు చేసిన వస్తువులను పరిశీలించి వారితో ముఖాముఖి కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పోరేషన్(లేపాక్షి) చైర్ పర్సన్ శ్రీమతి బడిగించల విజయలక్ష్మి మరియు జాతీయ బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బడిగించల చంద్రమౌళి నిర్వహించారు. అనంతరం చెంచులు చేసిన వివిధ రకాల గాజులు, తాటాకు బుట్టలు, తోరణాలు, అల్లికలు, పుట్టెతేనే వంటి వస్తువులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. చెంచులు డిసిహెచ్ నుండి గుర్తింపు కార్డ్స్ ఇప్పించాలని, దాదాపు 500 మంది కళాకారులు ఉన్నామని వీరికి సిడిసి, సిఎఫ్‌సి సెంటర్లు ఏర్పాటు చేయాలని, ఆధునిక డిజైన్స్‌పై శిక్షణ ఇప్పించాలని వారు తమ సమస్యలను వివరించారు. ఇందుకు చైర్‌పర్సన్ సానుకూలంగా స్పందించి మీ సమస్యలు పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. ఎపిహెచ్‌డిసి కర్నూలు మేనేజర్ తిమ్మయ్య, సిబ్బంది కిషోర్, ఎం.పి.టి.సి. కొడావత్‌నాయక్, తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం కార్యదర్శి నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## స్పందనలో ఆర్జీలు అధికంగా వస్తున్న మొదటి ఐదు శాఖలను గుర్తించండి



**నంద్యాల, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** స్పందన కార్యక్రమంలో వస్తున్న అర్జీలలో అధికంగా వస్తున్న సమస్యలపై మొదటి ఐదు శాఖలను గుర్తించాలని ముఖ్యమంత్రికార్యాలయ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య జిల్లా కలెక్టర్లను అదేశించారు. బుధవారం విజయవాడ నుంచి ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి నారాయణ భరత్ గుప్తాతో కలిసి జిల్లా కలెక్టర్లతో ఆమె విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నవరత్నాల పథకం ద్వారా రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలలో అయా శాఖల ద్వారా ప్రజలకు మెరుగైన, నాణ్యమైన సేవలను సంతృప్తిస్థాయిలో అందించాలని అదేశించారు. స్పందన ద్వారా అందుతున్న అర్జీలను నాణ్యవంతంగా పరిష్కరించడం ద్వారా అధికశాతం ప్రజల సమస్యలు తొలగి అధికారులపై ఒక మంచి నమ్మకం ఏర్పడుతుందని పేర్కొన్నారు. స్పందనలో సమస్యల పరిష్కారంపై జిల్లాస్థాయి అనాలసిస్‌నురూపొందించుకోవాలని సమస్యల పరిష్కారానికి ఇంకా తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వం ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేక అధికారిని నియమించిందన్నారు. వీరు త్వరలో అన్ని జిల్లాలో పర్యటిస్తున్నట్లు పూనం మాలకొండయ్య తెలిపారు. ఈకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, జేసి టి నిశాంతి. ఇంచార్జ్ డిఆర్వో కామేశ్వర్‌రావు, జిల్లా పరిషత్ డిప్యూటి సిఇఓ సుబ్బారెడ్డితో పాటు వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన నూతన ఎస్ఐ

**మహానంది, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** మహానంది పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ నాగేంద్ర ప్రసాద్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ముందుగా శ్రీకామేశ్వరీదేవి సమేత మహానందీశ్వరస్వామివార్లను దర్శించుకొని అనంతరం బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు ఎస్ఐగా బాధ్యతలు నిర్వహించిన నాగార్జునరెడ్డి నుంచి బాధ్యతలు తీసుకున్నారు. మద్దికెర స్టేషన్ నుంచి బదిలీపై మహానంది ఎస్ఐగా బదిలీపై వచ్చారు.

## ప్రభుత్వాసుపత్రిలో అగ్నిప్రమాదాలపై



**నంద్యాల హాస్పటల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో బుధవారం అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు వైద్యులు, నర్సులు, సెక్యూరిటీగార్డులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నంద్యాల అగ్నిమాపక శాఖ అధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు, స్పందన, అగ్నిమాపక శాఖ నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్స వాల్లో భాగంగా ప్రభుత్వాసుపత్రిలో కార్యక్రమాలు నిర్వహించారు. మెడికల్ సూపరింటెండెంట్ డా.విజయ్‌కుమార్ అధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి బి యోగేశ్వర్‌రెడ్డి, సిబ్బంది శివ, కులాయప్ప, గోపాల్, దిండేశ్వర్లు, శివకుమార్, సుబ్రమణ్యంలు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఆసుపత్రి భవన సముదాయాల్లో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు, లోపల చిక్కుకున్న, గాయాలతో ఉన్న రోగులను సురక్షిత ప్రదేశాలకు చేరవేసే రేస్క్యూ పద్ధతుల గురించి ప్రాక్టికల్ డెమో ద్వారా వివరించారు. ప్రమాదాలు జరిగినప్పుడు నివారణ పద్ధతుల గురించి తెలియజేసే గోడపత్రికలను, కరపత్రాలను అందజేశారు.

## కోడి గుడ్డు తెచ్చిన తంట.. పోలీస్‌స్టేషన్‌కు చేరిన పంచాయితీ

**నంద్యాల విద్య, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కోసం జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా చిన్నారులకు పౌష్టికాహారం అందించేందుకు కోడి గుడ్డును పంపిణి చేయాల్సి ఉంటుంది. కోడిగుడ్డు విషయంలో వంటమనిషికి ప్రధానోపాధ్యాయునికి వచ్చిన అవేశకావేశాలకు ఒకరిపై ఒకరు అరోపణలు, ప్రత్యారోపణలతో పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్న సంఘటన నంద్యాల జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల మేరకు నంద్యాల మండలం చాబోలు గ్రామంలో బుధవారం ప్రతిరోజు లాగే భోజనం తయారుచేసి విద్యార్థులకు గుడ్డుతో సహా వడ్డిస్తుండగా ఓ విద్యార్థికి పూర్తిగా గుడ్డు వేయకుండా కేవలం సొన మాత్రమే వేశారు. దీంతో ఆ విద్యార్థి ప్రధానోపాధ్యాయుడి దృష్టికి తీసుకెళ్లారు. ఈవిషయంపై వంటమనిషి తనకు చెబితే వేరే గుడ్డు ఇచ్చేదాన్ని కదా అక్కడికి వెళ్లి హెచ్‌ఎంకు చెప్పావా అని ప్రశ్నించింది. అక్కడి చేరుకున్న హెచ్ఎం రవికుమార్ వంటమనిషి వెంకట శివలక్ష్మీపై వాదనకు దిగారని అరోపించారు. ఇద్దరు ఒకరిపై ఒకరు కేకలు వేసుకుంటూ తీవ్రస్థాయిలో కొట్టుకునేంత పనిచేశారు. విద్యార్థుల ముందు ఇలా వాదులాడుకోవడం, కోట్లాడుకోవడం ప్రజలు కూడ సినిమా చూసినట్లు చూశారే కానీ ఏ ఒక్కరు కూడ విడిపించిన దాఖలాలు లేవు. ఇరువురు నంద్యాల తాలూక పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకొని కేసు నమోదుచేయాలని కోరారు. పోలీసులు విచారణ చేసి నమోదుచేస్తామని తెలిపారు. ఈవిషయంపై జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనరాధను ప్రభాతవార్త వివరణ అడగ్గా జరిగిన సంఘటనపై నంద్యాల ఎంఇఓ బ్రహ్మంతో విచారణ జరిపిస్తామని ఏవరు తప్పుచేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

**- జిల్లా ఎస్పీ ప్రజలకు సూచనలు**



**నంద్యాల క్రైం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ప్రజలకు సూచనలు ఇచ్చారు. బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం టెక్నాలజి అరచేతిలోకి రావడం తో అన్‌లైన్ కార్యకలాపాలు విఫరితంగా పేరిగి సైబర్ నేరాగాళ్ళ సంఖ్య అధికమవుతుందని సైబర్‌నేరాగాళ్లు కొన్ని అధునిక పద్ధతులు ఉపయోగించి యూజర్లను మోసం చేస్తున్నారని తెలిపారు. విడియోకాల్ ఫ్రాడ్, సోషల్‌మీడియా యాప్‌ల ద్వారా అందమైన యువతుల పోటోలు, పేర్లతో ప్రొఫైల్ క్రియేట్ చేసి సోషల్‌మీడియా ఖాతాలో ఉంచడం వల్ల పలువురిని ట్రాప్స్‌చేసి పరిచయం పెంచుకుంటారన్నారు. ఆ తరువాత విడియోకాల్ రికార్డింగ్, స్క్రీనింగ్‌షాట్ ఫోటోలు పంపి వినియోగదారులకు వలవేసి అందినకాడికి దోచుకుంటున్నారన్నారు. విడియోకాల్ ఫ్రాడ్... ప్రస్తుతం జరుగుతున్న నేరగాళ్ళలో ఇది కూడ ఒకటి ముఖ్యమైన సోషల్‌మీడియా యాప్‌ల ద్వారా అనగా వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రామ్, స్క్రీన్‌షాట్ ఫోటోలు చేసి అసభ్యకరంగా, అవమానకరంగా ఉండేలా ఫోటోలను ఇంటివారికి పంపిస్తు మానసిక వేదనకు గురయ్యేవిధంగా చేస్తున్నారన్నారు. ఒకరి నంబరు నుంచి మరోకరికి ఫోన్ చేసి బెదిరింపులకు గురిచేసేవిధంగా విడియోకాల్‌ను లిఫ్ట్‌చేస్తే డబ్బులు కాజేసే ప్రయత్నంచేస్తున్నారు. ఇలాంటి వాటికి గురయిన బాధితులు పోలీసులకు సమాచారం అందిస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.